27.02_Thur-Tharanam 1-8.qxd 2/26/2024 6:52 PM Page 1




www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

మంగళవారం ఫిబ్రవరి 27,2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర ఋతువుమాఘ మాసం - బహళ పక్షంతిథి:తదియ రా11.22 వరకువారం:మంగళవారం (భౌమ్యవాసరే) నక్షత్రం:హస్త తె5.20 వరకు యోగం:శూలం మ2.55 వరకు కరణం:వణిజ ఉ10.22 వరకు తదుపరి విష్టి రా11.22 వరకువర్జ్యం:మ12.08 - 1.54దుర్ముహూర్తము:ఉ8.43 - 9.29 మరల రా10.58 - 11.47 అమృతకాలం:రా10.43 - 12.29రాహుకాలం:మ3.00 4.30యమగండ/కేతుకాలం:ఉ9.00 -10.30 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 152 వైఎస్ఆర్/కడప మంగళవారం,27 ఫిబ్రవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 152 YSR/KADAPA Tuesday, 27 February 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# సముద్ర గర్భంలో కృష్ణుడికి మోదీ పూజలు

## ప్రాచీన ద్వారక వద్దకు స్కూబా డైవింగ్దైవానికి కానుకగా నెమలి పింఛాలు దేశంలో పొడవైన తీగల వంతెన ప్రారంభం





అరేబియా సముద్ర గర్భంలోని దేవ భూమి ద్వారక వద్ద పూజలు చేస్తున్న ప్రధాని మోదీ

దేవభూమి ద్వారక: ఫిబ్రవరి 26 (తరణం బ్యూరో)ప్రధాని నరేంద్రమోదీ ఆదివారం గుజరాత్ తీరంలో అరేబియా సముద్రంలో మరో సాహసకృత్యం చేశారు.నౌకాదళ డైవర్ల సాయంతో స్కూబా డైవింగ్ చేసుకుంటూ సముద్ర గర్భానికి చేరుకున్నారు. బెట్ ద్వారకా ద్వీపం వద్ద నీళ్లలోఉన్న ప్రాచీన ద్వారక నగరాన్ని చూసి తన్మయులయ్యారు. పద్మాసనం వేసి, తన వెంట తెచ్చుకున్న నెమలి పింఛాలను శ్రీకృష్ణునికి కానుకగా సమర్పించారు. అక్కడే పూజలు చేసి, సముద్ర ఉపరితలం మీదకి తిరిగొచ్చారు. చారిత్రక ఆధారాలున్న ద్వారక నగరాన్ని చేరుకుని దైవాన్ని ప్రార్థించడం దివ్యమైన అనుభూతిని ఇచ్చిందని, ఈ ప్రయాణాన్ని సాహసయాత్రగా కంటే విశ్వాసంతో చేసినదిగా భావించాలని ఆయన పేర్కొన్నారు. ఇటీవల లక్షద్వీప్ పర్యటనలో సాహసంతో స్విమ్మింగ్, స్నార్కెలింగ్ చేసిన ప్రధాని తన తాజా యాత్ర చిత్రాలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు.దశాబ్దాల కల నెరవేరిన క్షణాలివి"ఆధ్యాత్మిక వైభవం, అనంతమైన భక్తితో కూడిన పురాతన యుగానికి కాసేపు అనుసంధానమయ్యాను. శ్రీకృష్ణ భగవానుడు మనందరినీ ఆశీర్వదిస్తాడు. సముద్రగర్భ ద్వారకను చేరుకోవాలనేది నాకు దశాబ్దాల కల. ఎట్టకేలకు అది నెరవేరినప్పుడు, పవిత్ర భూమిని చేతులతో తాకినప్పుడు నా మది అంతా భావోద్వేగంతో నిండిపోయింది. అక్కడకు వెళ్లగానే దేశ వైభవమంతా కళ్లముందు కదలాడింది. వేదాల్లోనూ ఈ నగరం గురించి ఉంది. ఒక గొప్ప నగరానికి ప్రణాళిక, అభివృద్ధి ఎలా ఉండాలో చెప్పడానికి ఇది పెద్ద ఉదాహరణ. ఈ నిర్మాణ దార్శనికత చూశాక దేశాభివృద్ధికి నా సంకల్పం మరింత బలపడింది. శ్రీకృష్ణుడి కోరికపై విశ్వకర్మ ఈ నగరాన్ని నిర్మించారని చెబుతారు" అని మోదీ వివరించారు.అందుబాటులోకి సుదర్శన్ సేతుదేశంలో అతి పొడవైన తీగల వంతెన 'సుదర్శన్ సేతు' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. గుజరాత్‌లోని దేవభూమి ద్వారక జిల్లాలోని ఓఖా ప్రధాన భూభాగాన్ని.. బెట్ ద్వారక ద్వీపాన్ని కలిపే ఈ వంతెనను ప్రధాని ప్రారంభించారు. దీని పొడవు 2.32 కిలోమీటర్లు. రూ.979 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించారు. 27.20 మీటర్ల వెడల్పుతో నాలుగు వరుసలతో నిర్మించిన ఈ వంతెనపై 2.50 మీటర్ల వెడల్పైన నడకమార్గం కూడా ఉంది. ఈ రెండు ప్రాంతాల మధ్య ఇంతవరకు నాటుపడవలే ఆధారంగా ఉండేవి. కొత్త వంతెనపై పలుచోట్ల సౌరఫలకాలు ఏర్పాటుచేసి ఒక మెగావాట్ విద్యుదుత్పత్తి చేయనున్నారు. మొత్తం రూ.4,100 కోట్ల పనులకు మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పూర్తి బలాన్ని ఒక కుటుంబాన్ని ముందుకు తీసుకువెళ్లడానికే వినియోగించిందని విమర్శించారు. అన్ని కుంభకోణాలూ ఆ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని చెప్పారు. వాటన్నిటికీ తమ సర్కారు అడ్డుకట్ట వేసిందన్నారు. గత పదేళ్లలో సాధించిన అభివృద్ధిని వివరించారు. రాజ్‌కోట్‌లో నిర్మించిన ఎయిమ్స్‌ను ఆయన ప్రారంభించారు. మరో 4 రాష్ట్రాల్లో వాటిని వర్చువల్‌గా ప్రారంభించారు. ఇతరుల నుంచి ఆశలు అంతరించినప్పుడు మోదీ హామీ మొదలవుతుందని చెప్పారు. 50 ఏళ్లపాటు దేశానికి ఒకే ఎయిమ్స్ సంస్థ దిల్లీలో ఉంటే పది రోజుల్లోనే తాను ఏడు ఎయిమ్స్‌కు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశానని, వీటిలో రాయ్‌బరేలీ కూడా ఉందని వివరించారు. ఆరేడు దశాబ్దాల్లో లేని అభివృద్ధిని సాధించి ప్రజలకు అంకితం చేస్తున్నానన్నారు.

# భారత్ జోడో న్యాయ్ యాత్రలో అఖిలేశ్



ఆగ్రా: ఫిబ్రవరి 26 (తరణం బ్యూరో) కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సారథ్యంలో యూపీలో కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రలో ఆదివారం సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ)అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పాల్గొన్నారు.రానున్న లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో సీట్ల పంపిణీపై రెండు పార్టీల మధ్య పొత్తు కుదిరిన వేళ ఈ పరిణామం చోటుచేసుకుంది. ఆగ్రాలో రహదారికి ఇరువైపులా పెద్ద సంఖ్యలో వేచి చూస్తున్న ప్రజలకు అభివాదం చేస్తూ వారు ముందుకు సాగారు.భారీగా హాజరైన ఇరుపార్టీల కార్యకర్తలు వారికి మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ..రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వం రైతుల శక్తిని చూసి భయపడే పరిస్థితికి వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వం గద్దెదిగి, ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు.తమ ప్రభుత్వం రైతులకు తగు గౌరవం ఇస్తుందని చెప్పారు. వెనుకబడిన కులాలు, దళితులు, మైనారిటీలకు బీజేపీ తగు ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆరోపించారు. యాత్రలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా కూడా పాల్గొ న్నారు. అంతకుముందు నేతలు ఆగ్రాలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.జోడో యాత్రలో అఖిలేశ్ పాల్గొనడంపై కాంగ్రెస్ హర్షం వ్యక్తం చేసింది.

# ఈడీ ఓపికపట్టాలి': ఏడోసారి విచారణకు కేజ్రీవాల్ డుమ్మా



దిల్లీ: ఫిబ్రవరి 26 (తరణం బ్యూరో)మద్యం కుంభకోణం కేసు లో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరోసారి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు డుమ్మా కొట్టారు.దర్యాప్తు సంస్థ ఇచ్చిన సమన్ల ప్రకారం.. సోమవారం ఆయన ఈడీ కార్యాలయానికి వెళ్లాల్సి ఉండగా.. తాను హాజరుకావడం లేదని సీఎం సమాచారమిచ్చారు. ఆయన ఇలా విచారణకు గైర్హాజరుకావడం ఇది ఏడోసారి. 'ఈ ప్రస్తుతం ఈ అంశం కోర్టు పరిధిలో ఉంది. మార్చి 16న విచారణ జరగనుంది' అని ఆప్ వెల్లడించింది. దర్యాప్తు సంస్థ న్యాయ ప్రక్రియను గౌరవించాలని ఈ సందర్భంగా పేర్కొంది. పదేపదే సమన్లు జారీ చేయడం సరికాదని, కోర్టు ఆదేశాలు వెలువడే వరకు ఓపికతో వేచి ఉండాలని కోరింది.మద్యం కుంభకోణం కేసులో విచారణ నిమిత్తం జారీ చేసిన నోటీసులకు సీఎం స్పందించకపోవడంతో ఈడీ కొద్దిరోజుల క్రితం కోర్టును ఆశ్రయించింది. ఈ ఫిర్యాదుపై ఇటీవల న్యాయస్థానం నోటీసులు జారీ చేయడంతో కేజ్రీవాల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. ఆయన అభ్యర్థన మేరకు తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది.ఇదిలా ఉంటే.. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే సీబీఐ కేజ్రీవాల్‌ను విచారించింది. గతేడాది ఏప్రిల్‌లో 9 గంటల పాటు ప్రశ్నించారు. తాజాగా ఈడీ నమోదు చేసిన కేసులోనూ వరుసగా సమన్లు అందుతున్నాయి. ఇక ఇదే కేసులో దిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా, ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్ జైల్లో ఉన్నారు.

# కుప్పంకు కృష్ణా జలాలిచ్చిన సీఎం జగన్



కుప్పం ఫిబ్రవరి 26 (తరణం బ్యూరో)కుప్పానికి ఏమీ చేయని చంద్రబాబు ఇక్కడ ఎమ్మెల్యేగా అర్హుడేనా.?35 ఏళ్లు ఇక్కడ ఎమ్మెల్యేగా ఉండి కనీసం ఇల్లు కట్టుకోని బాబు ఇక్కడ అవసరమా?కుప్పం ప్రజలు చంద్రబాబును నిలదీయాల్సిన అవసరం ఉంది14

ఏళ్లు సీఎం గా ఉండి ఏ ఒక్క ఇంటికైనా మంచి చేశారా ?మంచి చేసుంటే చంద్రబాబుకు పొత్తులెందుకు ?భరత్ ను కుప్పం ఎమ్మెల్యేగా గెలిపించండి, మంత్రిని చేస్తాకుప్పంకు కృష్ణా జలాలు అందాయి. తాగు, సాగునీటి కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కుప్పం ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ... కరువు తాండవమాడిన కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలను తరలిస్తానన్న మాట నిలబెట్టుకుంటూ... సీఎం జగన్ కృష్ణా జలాలను కుప్పం నియోజకవర్గానికి విడుదల చేశారు. అనంతరం చిత్తూరు జిల్లాలోని రామకుప్పం మండలం రాజుపేట గ్రామంలో బహిరంగసభలో పాల్గొన్నారు. కుప్పం నియోజవర్గంలోని 110 మైనర్ ఇరిగేషన్ చెరువుల ద్వారా 6,300 ఎకరాల ఆయుకట్టుకు సాగునీరు, కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 4.02 లక్షల జనాభాకు త్రాగునీరు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. అనంత వెంకటరెడ్డి హంద్రీ-నీవా సుజల స్రవంతిలో భాగంగా రూ.560.29 కోట్ల వ్యయంతో చేపట్టిన కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తిచేశామని తెలిపారు.

# దేశం కోసం యువత ఓటేయాలి

## తొలి ఓటర్లు రికార్డు సృష్టించాలి మన్ కీ బాత్‌లో ప్రధాని 3 నెలలపాటు ఈ కార్యక్రమానికి విరామం

దిల్లీ: ఫిబ్రవరి 26 (తరణం బ్యూరో)తొలిసారిగా ఓటు హక్కు సాధించిన యువత దేశం కోసం ఓటేయాలని, పోలింగ్‌లో కొత్త ఓటర్లు రికార్డు సృష్టించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.ప్రస్తుతం దేశంలోని ప్రతి రంగంలోని అభివృద్ధిలోనూ నారీశక్తి అత్యున్నత శిఖరాలను చేరిందని పేర్కొన్నారు. మన్ కీ బాత్ 110వ ఎపిసోడ్‌లో భాగంగా ఆదివారం ఆయన రేడియోలో ప్రసంగించారు. మన్ కీ బాత్ అనేది అత్యంత విజయవంతమైన కార్యక్రమమని, దేశ సమష్టి సామర్థ్యానికి, విజయాలకు ఇది అంకితమైందని చెప్పారు. ప్రజల కోసం ప్రజలే నిర్వహించే కార్యక్రమమని తెలిపారు. అయినా త్వరలో అమల్లోకి రానున్న ఎన్నికల కోడ్ నేపథ్యంలో మన్ కీ బాత్‌ను 3 నెలలపాటు నిలిపేస్తున్నామని వెల్లడించారు. ఎన్నికలయ్యాక మళ్లీ ప్రారంభిస్తామని చెప్పారు. తొలిసారిగా ఓటు వచ్చిన వారంతా పోలింగ్‌లో పాల్గొనాలని, తమ ఆకాంక్షలకు దానిని గుర్తుగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. యువత రాజకీయ కార్యకలాపాల్లో భాగస్వాములుగా ఉండటమే కాకుండా చర్చలు, సమావేశాల్లో పాలుపంచుకోవాలని సూచించారు. 'మీ తొలి ఓటు మీ దేశం కోసం వేస్తున్నారనే విషయాన్ని గుర్తు పెట్టుకోండి. ఇప్పటికే ఎన్నికల సంఘం ఈ దిశగా ప్రచారం ప్రారంభించింది. అధిక సంఖ్యలో యువత పోలింగ్‌లో పాల్గొంటే దేశానికి మేలు కలుగుతుంది' అని మోదీ పేర్కొన్నారు. మార్చి 8వ తేదీన జరిపే అంతర్జాతీయ మహిళా దినోత్సవంద్వారా దేశ అభివృద్ధి ప్రయాణంలో నారీశక్తి సాధించిన విజయాలకు శాల్యూట్ చేద్దామని ప్రధాని పిలుపునిచ్చారు.డ్రగ్స్ నుంచి యువతను కాపాడుకోవాలిమాదకద్రవ్యాల వ్యసనం నుంచి యువతను రక్షించాల్సిన



అవసరం ఉందని ప్రధాని మోదీ చెప్పారు. ఈ మహమ్మారిని ఎదుర్కొనేందుకు బలమైన కుటుంబ వ్యవస్థ అవసరమని అన్నారు. కుటుంబం బలహీనపడినపుడు, దాని విలువలు క్షీణించినప్పుడు సర్వత్రా ప్రభావం పడుతుందని చెప్పారు. రోజుల తరబడి కుటుంబ సభ్యులు కలుసుకోకపోయినా, మాట్లాడుకోకపోయినా ఇబ్బందులు పెరుగుతాయన్నారు. దేశాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడానికి కుటుంబాలు దృఢంగా ఉండాలని ప్రధాని చెప్పారు. 'గాయత్రీ పరివార్' స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన అశ్వమేధ యాగ అనే కార్యక్రమంలో ప్రజలనుద్దేశించి మోదీ వీడియో సందేశమిచ్చారు. ఎన్నికల ముంగిట 'అశ్వమేధ యాగ' పేరుతో జరిగే కార్యక్రమంలో పాల్గొనడంపై తాను ఒకింత సంశయించానని, అయితే ఇదొక పవిత్ర కార్యక్రమమని చెప్పారు.

# టీటీడీ బోర్డు కీలన నిర్ణయాలు..

## రమణ దీక్షితులుపై వేటు



తిరుమల: ఫిబ్రవరి 26 (తరణం బ్యూరో)తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సమావేశం చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో జరిగింది.ఈ సమావేశంలో బోర్డు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశం అనంతరం చైర్మన్ ఈ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. ఇక నుంచి ప్రతి ఏటా ఫిబ్రవరి 24న తిరుపతి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆరు రోజుల క్రితం రమణదీక్షితులు టీటీడీ అధికారులు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అహోబిలం మఠం, టీటీడీ జీయలర్‌లపై నీచాతినీచమైన ఆరోపణలు చేశారని, దీంతో రమణ దీక్షితులును ఉద్యోగం నుంచి తొలగిస్తూ నిర్ణయించినట్లు చైర్మన్ భూమన తెలిపారు. కాగా, దేవస్థానం ఉద్యోగులకు బోర్డు శుభవార్త చెప్పింది. 4736 ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, 4200 కార్పొరేషన్ ఉద్యోగులతో కలిపి 9వేల మందికి జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

27.02_Thur-Tharanam 1-8.qxd 2/26/2024 6:52 PM Page 2



# ఘనంగా కాశిరెడ్డినాయనస్వామి ౨౨వ ఆరాధన మహోత్సవాలు



సిద్ధవటం ఫిబ్రవరి 26(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) భాకరాపేట శివారులో వెలసిన శ్రీశ్రీశ్రీ సద్గురు కాశిరెడ్డినాయనస్వామి 22 వ ఆరాధన మహోత్సవములు ఆదివారం ఘనంగా జరిగాయి ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అన్నదాన కార్యక్రమం కోసం జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి లు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు ఏకుల రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాట ప్రదర్శనకు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు

# క్రాస్మింటన్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ ఆధ్వర్యంలో స్టేట్ ఓపెన్ ర్యాంకింగ్ క్రాస్మింటన్ ఛాంపియషిప్ 2024 పోటీలు.

## స్టేట్ సెక్రటరీ మనిగే భాస్కర్ నాయుడు.



మదనపల్లె ఫిబ్రవరి 26, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :క్రాస్మింటన్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మొదటి సారి మదనపల్లె లో స్టేట్ ఓపెన్ ర్యాంకింగ్ క్రాస్మింటన్ ఛాంపియషిప్ 2024 పోటీలు జరిగాయి. ఆదివారం జరిగిన ఈ పోటీలలో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి తో తలపడి తమ ప్రతిభ ను ప్రదర్శించారు. అన్నమయ్య జిల్లా, పుంగనూరు రోడ్, మదనపల్లె పట్టణం లో గల యం కె ఎన్ స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు స్టేట్ సెక్రటరీ మనిగే భాస్కర్ నాయుడు పర్యవేక్షణ లో ఈ పోటీలు కొనసాగాయి. రెండు రోజులు పాటు కొనసాగిన పోటీలు ఆహ్లాదకరమైన వాతా వరణంలో 1వ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఓపెన్ ర్యాంకింగ్ క్రాస్మింటన్ ఛాంపియన్‌షిప్ 2023 - 24 పోటీలు ఈ నెల 24 మరియు 25 వ తేదీలలో అండర్ 8, 10, 12, 14, 16, 18, బాలురు మరియు బాలికల, ఓపెన్ సింగిల్ - పురుషులు మహిళలు ఓపెన్ సింగిల్ మరియు డబుల్స్ మరియు మిక్స్‌డ్ డబుల్స్ పోటీలు కొనసాగాయి. ఈ పోటీలలో పురుషులు విభాగం లో జి. పునీత్ విజేత గా, యం. ఆదిత్య నాయుడు రన్నరప్ గా నిలచారు.మహిళల విభాగం లో ఎం. శృతిన్ మొదటి స్థానం లో నిలవగా, 2వ స్థానం లో ఎం. లయ లు నిలచారు. బాయ్స్ 14 ఏళ్ళ లోపు విభాగం లో యం. జగదీష్ నాయుడు మొదటి స్థానం లో, అరుణ్ ప్రకాష్ ద్వితీయ స్థానాలను కైవసం చేసుకొన్నారు. 12 ఏళ్ళ లోపు బాలుర విభాగం లో వై. హనీష్ నాయుడు మొదటి స్థానం లోను, ఎ. మహీంద్ర బాబు రెండవ స్థానం దక్కించు కొన్నారు. 12 ఏళ్ళ లోపు అమ్మాయిల విభాగం లో బి. ప్రణిత రెడ్డి ప్రథమ స్థానం లోను, ఎస్. చరణిత బాయి ద్వితీయ స్థానం లో నిలిచారు. బాలురు 10 ఏళ్ళ లోపు విభాగం లో వై. హషన్ నాయుడు ప్రథమ స్థానం, జీవన్ రెండవ స్థానం లో నిలచారు. ఈ సందర్భంగా మనిగే భాస్కర్ నాయుడు మాట్లాడుతూ క్రాస్మింటన్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్, ఆల్ ఇండియా క్రాస్మింటన్ ఆర్గనైజేషన్ ల ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పిల్లలు, యువత, మరియు ఆసక్తి గల వారిని ప్రతిభ కలిగిన క్రీడాకారులు గా తీర్చి దిద్దడం తో పాటు జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీల లో తలపడే విధంగా ఆల్ రౌండర్స్ గా తీర్చి దిద్దడం యం కె ఎన్ స్పోర్ట్స్ అకాడమీ లక్ష్యం అన్నారు.

# విద్యార్థులు సేవా భావాన్ని అలవర్చుకోవాలి




(విశాఖపట్నం.ఫిబ్రవరి26,తరణం ప్రతినిధి)స్థానిక డాక్టర్ వి.ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా సోమవారం కార్యక్రమంలో డాక్టర్ వి.రత్నభారతి యన్.యస్.యస్ పి.ఓ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల చోడవరం నుంచి వచ్చి విద్యార్థులకు జాతీయ సేవా పథకం యొక్క ప్రయోజనాలు వాటిలో వచ్చే అవార్డులు, ఎన్.ఐ.సి క్యాంపు,అడ్వెంచర్ క్యాంపు,రిపబ్లిక్ డే పెరేడ్ విషయాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. తదుపరి ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ పోల

ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా రాష్ట్రపతి అవార్డు తీసుకునే సౌలభ్యం కూడా ఉందని విద్యార్థులు చదువుతో పాటు సేవలో నిమగ్నం అవ్వాలని విద్యార్థులకి ఉద్బవించారు.

# ఈశ్వరమ్మ కాలనీ లో మురుగు నీటి సిమెంట్ కాలువల నిర్మాణానికి భూమి పూజ.

## పది లక్షల పంచాయతీ నిధులతో నిర్మాణ పనులు ప్రారంభం. కొత్త ప్రభుత్వం రాగానే పంచాయతీ ని అన్ని మౌలిక సదుపాయాలతో ఆదర్శంగా అభివృద్ధి చేస్తాం. మదనపల్లి నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ నిస్సార్ అహమ్మద్.



మదనపల్లె ఫిబ్రవరి 26, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి మండలం ఈశ్వరమ్మ కాలనీ పంచాయతీ కేంద్రం లో మురుగు నీటి సిమెంట్ కాలువల నిర్మాణానికి మదనపల్లె నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ నిస్సార్ అహమ్మద్ భూమి పూజ చేశారు. ఆదివారం పంచాయతీ సర్పంచ్ యం. రెడ్డెమ్మ, మాజీ ఎంపిటిసి శ్రీకాంత్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైయస్సార్సీపి ఇంచార్జ్ నిస్సార్ అహమ్మద్, మదనపల్లి మునిసిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి, ఎంపిటిసి బ్రశ్రీ, మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఇస్మాయిల్, సర్పంచులు కరుణాకర్ రెడ్డి, నారాయణ స్వామి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ కు శ్రీకాంత్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అలాగే పూలమాల దుశ్శాలువ తో సన్మానించారు. అనంతరం కాలువ నిర్మాణ పనులకు సాంప్రదాయ బద్ధంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మదనపల్లి మున్సిపాలిటీకి అనుకొని ఉన్న ఈశ్వరమ్మ కాలనీ ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్ద దానికి కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా గ్రామపంచాయతీ నిధులనుంచి మురుగునీటి సిమెంట్ కాలువలు 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నట్లు ప్రకటించారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఇటు సంక్షేమానికి అటు అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని శాసనసభకు తనను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. వైఎస్ఆర్సిపి నాయకుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఈ నేపథ్యంలోనే ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిల సహకారం తో ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ సహకారం తో అభివృద్ధి పనులు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. శాసనసభ ఎన్నికలు ముగిసి కొత్త ప్రభుత్వం కొలువు తీరగానే ఈ ప్రాంతంలో మరిన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి, సిమెంట్ రోడ్లు నిర్మాణానికి కట్టుబడి ఉన్నాయని హామీ ఇవ్వడం జరిగిందని చెప్పారు. జింకా వెంకటాచలపతి మాట్లాడుతూ ఈశ్వరమ్మ కాలనీ లో పది లక్షల రూపాయల గ్రామ పంచాయతీ నిధులతో మురుగు నీటి సిమెంట్ కాలువలు నిర్మాణం చేపట్టడం జరుగుతోందని, జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో గ్రామాల అభివృద్ధి పేదల సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని అభివృద్ధి పనులు ఈ ప్రాంతంలో చేపట్టడం జరుగుతుందని కావున రానున్న ఎన్నికల్లో ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారినిలు

## రాజా శరత్ బాబు



రాజంపేట. ఫిబ్రవరి.26 (తరణం. ప్రతినిధి)ఈ నెల25వ తేదీ ఆదివారం కదిరి లో జరిగిన నాలుగవ నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్ 2024 పోటీలలో రాజంపేట బాలికల వసతి గృహంలో నివసించే బాలికలు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు వాసవి సహృదయ సేవా ట్రస్ట్ అధ్యక్షులు రాజా శరత్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే ఛాంపియన్ షిప్ 2024 పోటీలలో రాజంపేట బీసీ గర్ల్స్ హాస్టల్ నుంచి వచ్చిన విద్యార్థులకు వాసవి సహృదయ సేవా ట్రస్ట్ సహాయ సహకారాలతో పోటీలలో పాల్గొనడం జరిగిందన్నారు. పోటీలలో పాల్గొన్న క్రీడాకారినీలు వై. అమృత 9వ తరగతి అండర్ 15లో 40-45 కేజి విభాగంలో గోల్డ్ మెడల్,ఎస్.కీర్తి 8వ తరగతి 30-35 అండర్ 15 విభాగంలో బ్రాంజ్ మెడల్,ఎం.జోస్నప్రియ 9వ తరగతి 40-45 అండర్ 15 విభాగంలో బ్రాంజ్ మెడల్, ఏ. లాలిత్య ఎనిమిదవ తరగతి 35-40 అండర్ 13 విభాగంలో సిల్వర్ మెడల్, ఎస్. షరీన ఎనిమిదవ తరగతి 35- 40 విభాగంలో సిల్వర్ మెడల్, టి.స్వాతి 9వ తరగతి 40-45 అండర్ 13 విభాగంలో సిల్వర్ మెడల్, సాధించింది అత్యున్నత ప్రతిభ కనబరచడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులందరికి అకామినేషన్ తో పాటు అన్ని సౌకర్యాలను రాజంపేట వాసవి సహృదయ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు శరత్ బాబు అందజేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ మంచి ప్రతిభ కనబరచాలని అన్నారు.10 మంది విద్యార్థులు ఈ టోర్నమెంట్లో ఆడడం జరిగింది, ఇందులో భాగంగా 6 మంది విద్యార్థులు బహుమతులు పొందడం జరిగిందనీ అన్నారు.

# ఉనికి కోల్పోతున్న వైసిపి

## - కొణతాల వెంకటరావు



(అనకాపల్లి.ఫిబ్రవరి26, తరణం ప్రతినిధి)వైసీపీలో సంక్షోభాన్ని చక్కదిద్దుకోలేని మంత్రులు అంబటి రాంబాబు బొత్స సత్యనారాయణ సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి ఉత్తరాంధ్ర సామంత రాజు వైవి సుబ్బారెడ్డి లు తెలుగుదేశం అధినేత చంద్రబాబు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రానున్న ఎన్నికల్లో పొత్తులో ఉమ్మడి అభ్యర్థులుగా 94 మందిని తెలుగుదేశం పార్టీ తరఫున 5 గురు జనసేన తరఫున అభ్యర్థులను చూసి వైసీపీలో భయాందోళన మొదలైందని పొత్తు నుండి పవన్ కళ్యాణ్ ను ఏ విధంగా బయటికి వెళ్ళగొట్టాలని అతను పై దుర్భాషలాడుతున్న వైసీపీ పార్టీ 7 దశలలో అభ్యర్థులను పూర్తిస్థాయిలో ప్రకటించలేని వారు చంద్రబాబు పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసే హక్కు లేదని ఆ స్థాయి మీకు లేదని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ఘాటుగా వైసీపీ నాయకుల పై విరుచుకుపడ్డారు.రానున్న ఎన్నికలలో వైసీపీ తరఫున పోటీ చేసే అభ్యర్థులు లేక నెలలు గడుస్తున్న అభ్యర్థులు దొరకడం లేదని,పార్లమెంట్ అభ్యర్థులుగా శ్రీకాకుళం వరకు పోటీ చేయడానికి వైసీపీ తరఫున ఆసక్తి చూపడం లేదని ఓటమి తప్పదని ఎన్నికల్లో డబ్బులు పోగొట్టుకోవాల్సి వస్తుందని ప్రస్తుత ఎమ్మెల్యేలుగా ఉన్నవారు పార్లమెంట్ సభ్యులుగా

ఉన్నవారు పార్టీకి దూరంగా ఉన్నారని వారి పార్టీని చక్కదిద్దుకోకుండా ఇతర పార్టీలపై విమర్శలు చేసే నైతిక హక్కు మీకు లేదని ఆ స్థాయి ఏనాడో దిగజారి పోయారని వెంకటరావు మండిపడ్డారు. జగన్ రెడ్డి అరాచక పాలన నుండి విముక్తి ఆంధ్రప్రదేశ్ ని నెలకొల్పాలని,రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని ఉద్దేశంతో తెలుగుదేశం జనసేన ఉమ్మడిగా ముందుకు వెళుతున్నారని,దాన్ని ఏ విధంగా విచ్ఛిన్నం చేయాలని, రెచ్చగొట్టే చర్యలు,కుట్రలు కుతంత్రాలతో ఎక్కడకక్కడ గొడవలు చేయడానికి అటు సోషల్ మీడియా ఇటు పోలీసు యంత్రాంగ సహకారంతో దాడులు చేయడానికి సిద్ధపడుతున్నారని దీన్ని ఎదుర్కోవడానికి తెలుగుదేశం జనసేన శ్రేణులు తిప్పి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారని భయపడేది లేదని,తరిమి కొట్టడానికి సంసిద్ధంగా ఉన్నామని వెంకటరావు అన్నారు.వైసీపీకి అభ్యర్థులు నిర్ణయించే వ్యక్తులు లేకపోవడంతో సీఎంఓ ఆఫీసులో కార్యదర్శిగా ఉన్న ఐఏఎస్ అధికారి ధనుంజయ రెడ్డికి అప్పగించడం చూస్తే వైసిపి దీన పరిస్థితి అర్థమవుతుందని,పవన్ కళ్యాణ్ ప్రకటించిన లిస్టులో పవన్ కళ్యాణ్ పేరే ప్రకటించుకోలేకపోయారని అంబటి,సజ్జల,మీరు ఏడు లిస్టులు ప్రకటించారు మీ నాయకుడు జగన్ రెడ్డి పేరు ఎక్కడ ఉందో ప్రకటించలేని వారికి గురువింద సమేత ను గుర్తుకు తెచ్చుకోవాలని వెంకటరావు ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ధనంతో ముఖ్యమంత్రి హోదాలో పార్టీ సమావేశాలు మాదిరిగా ప్రసంగాలు చేస్తున్న జగన్ రెడ్డి బలహీనవర్గాల ఓట్లు కావాలి కనుక జగన్ రెడ్డి నా అనే పాట పాడుతున్నారని,తన పల్లకి మోసే బోయిలుగానే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీస్ ఉండాలని జగన్ రెడ్డి కోరుకుంటారని,అందుకే అధికార కేంద్రాల దరిదాపుల్లో కూడా బలహీన వర్గాలను రానివ్వరని,ప్రభుత్వ పరంగా తన తరుపున వ్యవహారాలను చక్కదిద్దుతున్న వారిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఎంతమంది ఉన్నారో జగన్ రెడ్డి చెప్పాలని వెంకటరావు డిమాండ్ చేశారు.కీలక పాత్ర పోషిస్తున్న ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి,జవహర్ రెడ్డి,సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి,చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,మిథున్ రెడ్డి,ఇక నెల నెల తాడేపల్లి ప్యాలెస్ కి కప్పం కడుతున్న ఘనుల శాఖ డైరెక్టర్ వెంకట్ రెడ్డి,మద్యం సరఫరా చేసే సంస్థ ఎండి వాసుదేవ రెడ్డి తప్ప రెడ్ల రాజ్యం బీసీలను దరిదాపుల్లో లేకుండా చేస్తున్నారని ముమ్మాటికి బీసీ ద్రోహులుగా జగన్ రెడ్డి మిగిలిపోతారని, వెంకటరావు అన్నారు.అర్హత కలిగిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఎంతోమంది ఉన్నప్పటికీ ఆ వర్గాలకు ప్రాతినిధ్యం ఎందుకు కలిగించడం లేదని వెంకటరావు ప్రశ్నించారు. అందుకే వైసిపి కబాందాస్త్రాల నుండి విముక్తి ఆంధ్రప్రదేశ్ కోసం తెలుగుదేశం జనసేన పొత్తును సమర్థిస్తూ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకోవలసిన బాధ్యత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై ఉందని అందరూ సహకరించి అభ్యర్థులు విజయానికి కృషి చేయాలని వెంకటరావు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో అనకాపల్లి పార్లమెంట్ వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి కర్రి మల్లేశ్వరరావు టిఎన్టియుసి పార్లమెంట్ కార్యదర్శి బుద్ధ భువనేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజానికి తోడ్పడాలి

## పోతుగుంట రమేష్ నాయుడు





రాజంపేట.ఫిబ్రవరి.26 (తరణం ప్రతినిధి)విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజానికి తోడ్పడాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. సోమవారంరాజంపేటలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం, ఫేర్వెల్ డే కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇన్చార్జి ప్రిన్సిపాల్ జయలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు చక్కగా చదువుకొని రాబోవు పరీక్షల్లో చక్కగా పరీక్షలు రాసి అందరూ

ఉత్తీర్ణులు కావాలని ఆశీర్వదిస్తూ, విలువలతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే సమాజం పట్ల మన బాధ్యత పెరుగు తుందన్నారు.ప్రతి విద్యార్థిని విద్యార్థి కూడా సమాజంలో జరుగుతున్న మార్పులను ఎప్పటికప్పుడు కొత్త విధానాలను నేర్చుకుంటూ సాంకేతిక పరిజ్ఞానం పెంచుకుంటూ ప్రతి ఒక్కరు కూడా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్ళినప్పుడే జీవితంలో విజయం సాధిస్తారన్నారు.ప్రతి ఒక్కరు కూడా తల్లి తండ్రి గురువు దైవం సూత్రాన్ని పాటిస్తూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను విద్యాబుద్ధులు నేర్పిన గురువులను మర్చిపోకుండా వారి సూచనలతో ఎప్పటికప్పుడు మార్పులు చేసుకుంటూ ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు. తల్లిదండ్రులకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు చదువుకున్న కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థినులందరికీ కూడా పరీక్షలు దృష్టిలో పెట్టుకొని వారికి పరీక్ష ప్యాడ్స్ ను అందజేయడం జరిగింది . అనంతరం పోతు గుంట రమేష్ నాయుడు ని ఉపాధ్యాయులు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు రమణ,కే సుబ్రహ్మణ్యం, జి. సరిత, రమణయ్య, శ్రీవిద్య, ప్రసన్న లక్ష్మి, శ్రీనివాసులు, నరేష్ తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం...

## వైయస్సార్ నాలుగో విడత ఆశ్ర పంపిణీ చేసిన.. ఎమ్మెల్సీ మేరిగా మురళీధర్.. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనక దేవసేనమ్మ





నెల్లూరు ఫిబ్రవరి 26(తరణం బ్యూరో )మహిళలు ఎక్కడ గౌరవింప బడితే..అక్కడ వర్షాలు సమృద్ధిగాకురుస్తాయని, వైకాపా హయాంలో మహిళలు గౌరవింప బడ్డారని ఎమ్మెల్సీ మేరిగ మురళీ ధర్ పేర్కొన్నారు.గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయనతో పాటు స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పాల్గొని ప్రసంగించారు.పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో వైఎస్సార్ నాలుగో విడత ఆసరా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్,స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,వైకాపా సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి తదితరులకు మహిళలు ఘన స్వాగతం పలికారు.అక్కడ ఏర్పాటు చేసిన సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వారు పాలాభిషేకం చేశారు.వైఎస్సార్ నాలుగో విడత ఆసరాకు సంబంధించి ఐదు కోట్లా ఆరు లక్షల రూపాయల నగదు చెక్కును పొదుపు సంఘాలకు అతిధుల చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ...వైకాపా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు మరెక్కడా లేవన్నారు.వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మరోసారి ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపు నిచ్చారు.సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చారని ఆయన వివరించారు.స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ...నేను విన్నాను..నేను ఉన్నాను..నేను చేస్తాను అన్నట్లుగానే.. సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని, అందుకు ముఖ్యమంత్రికి హాట్సాప్ చెబుతున్నామని పేర్కొన్నారు.సంక్షేమ పథకాలు నేరుగా పేదలకు అందాలనే ఉద్దేశ్యంతో సీఎం జగన్ వాలంటీర్,సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని గుర్తు చేశారు.చెప్పిన విధంగా రుణమాఫీ చేశారన్నారు.ఆసరా కింద మహిళా గ్రూపులు వ్యాపారాభి వృద్ధి చేసేందుకు నగదు అందజేస్తున్నారని,అందరూ కలిసి వ్యాపారాభివృద్ధి పై చర్చించి అందులో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని దేవసేనమ్మ వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిరణ్ కుమార్ ,వైకాపా నాయకులు చేవూరి విజయ మోహన్ రెడ్డి,గూడూరు రూరల్ మండల అధ్యక్షుడు మల్లు విజయ కుమార్ రెడ్డి,బాబు రెడ్డి,రాజారెడ్డి, సురేష్ రెడ్డి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పని చేసే నాయకుడు జంగాల శివరామ్ రాయల్.

## పుట్టిన రోజు వేడుకల్లో కొనియాడిన ప్రముఖులు. జనసేన,తెలుగుదేశం పార్టీ నాయకులు సమక్షంలో కేక్ కటింగ్.



మదనపల్లె ఫిబ్రవరి 26, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :సమాజ సేవలో ముందుండే జంగాల శివరామ్ రాయల్ ప్రజలకు మరింత సేవ చేయాలని జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి, రాష్ట్ర చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి అడపా సురేంద్ర, తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్, రాటకొండ మధుబాబు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు. పేదలకు సేవ చేయడం ద్వారానే సంతృప్తి అని నమ్మి సామాజిక బాధ్యతగా తనవంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవా కార్యక్రమాల ద్వారా అందరివాడుగా పేరు తెచ్చుకొన్నారు. జంగాల శివరామ్ రాయల్ చిరకాలం తన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షిస్తూ కమ్మవీధి జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం జన్మదినం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా గంగారపు రామదాస్ చౌదరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జంగాల శివరామ్ రాయల్ కు జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు దుశ్శాలువతో సన్మానించి పుష్పగుచ్చాలు అందించి, పూలహారాలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ తినిపించి సంతోషాన్ని పంచుకున్నారు. పలు రాజకీయ పార్టీ ల నాయకులు హాజరై శుభకాంక్షాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తున్న జంగాల శివరామ్ సేవలను కొనియాడారు. పార్టీ కార్యక్రమాలకు ఎప్పుడూ ముందుగానే వుంటు చురుకైన పాత్ర పాల్గొనడం, సోషియల్ మీడియాలో చురుకుగా వుంటూ పార్టీ పటిష్ఠం చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. పార్టీ కార్యక్రమంలో ఇంటింటా కరపత్రాలు పంపిణి చేసి జనసేన, తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు కావాలని ప్రజలకు వివరించడంలో శివరాం రాయల్ ఎంతో కష్టపడ్డారని కొనియాడారు. నియోజక వర్గంలో జనసేన పార్టీ అభ్యర్ధికి ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలని ఎంతో కష్టపడి, ఎక్కువ సమయం పార్టీ కోసం కేటాయించడం జరుగుతుందని కొనియాడారు. రాబోవు రోజుల్లో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ నాయకుడు జంగాల శివరామ్ రాయల్ కు భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు, ప్రసాదించడంతో పాటు ఉజ్వల భవిష్యత్తును అందించాలని, కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నిండునూరేళ్లు సుఖసంతోషాలతో వుండాలని కోరుకున్నారు. అనంతరం జంగాల శివరామ్ రాయల్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు, శ్రేయో భిలాషులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తన మీద అభిమానంతో తనకోసం వచ్చిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ మంత్రి నారాయణ, అజీజ్‌తో వీపీఆర్ ను భేటీ...



నెల్లూరు ఫిబ్రవరి 26(తరణం బ్యూరో )నెల్లూరు నగరం లో వేమిరెడ్డికి పుష్పగుచ్చంతో స్వాగతం పలికిన నేతలు పలు విషయాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చకున్నారు.వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సోమవారం మాజీ మంత్రి, నెల్లూరు సిటీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్‌లతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలోని నారాయణ ఇంటికి వేమిరెడ్డి చేరుకొని...మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వీపీఆర్‌కి నారాయణ, అజీజ్‌లు పుష్పగుచ్చతో స్వాగతం పలికారు. అనంతరం ముగ్గురు భేటీ అయ్యారు. కొద్ది సేపు పలు విషయాలపై సుదర్ఘంగా చర్చించారు. ఈ భేటీలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయానికి రూ.1లక్షా 1,116 విరాళం అందించిన బ్రాండిక్స్ దొరస్వామి



(అనకాపల్లి.ఫిబ్రవరి26, తరణం ప్రతినిధి)అచ్యుతాపురం మండలం హరిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయానికి బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ భారతీయ భాగస్వామి దొరస్వామి సొంత నిధుల నుంచి1లక్ష 1,116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఆదివారం నాడు ఆలయాన్ని సందర్శించిన దొరస్వామికి వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణ కుంభంతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు, అమ్మవారి కరుణా కటాక్షాలు %ు%హరిపాలెం గ్రామస్తులందరిపైనా ప్రసరించాలని ప్రార్ధించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువతతో స్థానిక పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు.మహిళలకు ఉపాధి అవకాశాల పరంగా బ్రాండిక్స్ సంస్థ గొప్ప చేయూత ఇస్తున్నదని,అదేవిధంగా కంటి చికిత్స శిబిరాలు ఎంతగానో మేలు చేస్తున్నాయని గ్రామస్తులు చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారిశెట్టి లక్ష్మీకాంతం సూర్యనారాయణ,ఉప సర్పంచ్ మారిశెట్టి వెంకట సీతారాం,ఎంపిటిసి శరగడం లక్ష్మి జ్యోతిర్మయి ప్రసాద్, అడ్వకేట్ శరగడం అప్పలనాయుడు,పెంటకోట నాయుడు,వర,కే.రాము, ఎం.రాము,అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 28తేదీన సున్నా వడ్డీ కింద రైతుల ఖాతాల్లో నగదు జమ

## వ్యవసాయశాఖ అధికారిణి హైమావతిజి




నెల్లూరు ఫిబ్రవరి 26(తరణం బ్యూరో )ఈనెల 28వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సున్నా వడ్డీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని మండల వ్యవసాయాధికారిణి తెలిపారు.సైదాపురం మండలంలోని చాగణం, గులించర్ల గ్రామాల్లో ఏర్పాటై ఉన్న రైతు భరోసా కేంద్రాలను ఆమె పరిశీలించారు. అనంతరం రైతులకు అభివృద్ధి సంక్షేమంపై సూచనలివ్వాలని సిబ్బందికి వివరించారు.సైదాపురం మండలంలోని చాగణం, గులించర్ల గ్రామాల్లో ఏర్పాటై ఉన్న రైతు భరోసా కేంద్రాలను మండల వ్యవసాయాధికారిణి పరిశీలించారు. కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. రైతులకు వివరించాల్సిన అంశాలపై వారికి పలు సూచనలిచ్చారు. అనంతరం మండల వ్యవసాయాధికారిణి హైమావతి మాట్లాడుతూ..ఈనెల 28వ తేదీన సీఎం జగన్మోహన్ రెడ్డి సున్నా వడ్డీ కింద రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తారన్నారు.సకాలంలో చెల్లిస్తే వడ్డీ మాఫీ ఉంటుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు స్వరూపా రాణి, సాయి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

## విజేతలకు బహుమతులు అందజేసిన అతికారి కృష్ణ



సిద్ధవటం ఫిబ్రవరి,26(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం దిగువపేట లోని శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం ప్లే గ్రౌండ్ నందు జరుగుతున్న వాలీబాల్ టోర్నమెంట్ క్రీడలు ఆదివారం ఘనంగా ముగిశాయి గెలుపొందిన క్రీడాకారులకు రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని తెలిపారు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని అన్నారు రాబోయే రోజుల్లో యువత పెద్ద ఎత్తున జనసేన పార్టీకి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు తన కుమారుడు జశ్వంత్ కృష్ణ క్రికెట్ క్రీడలలో ఇంటర్నేషనల్ స్థాయిలో ఆడడం గర్వంగా ఉందని అతనిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు క్రీడాకారులకు సరైన గుర్తింపు ప్రోత్సాహాలు జనసేన పార్టీకి సాధ్యమని అతికారి కృష్ణ తెలియజేశారు అనంతరం గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి కోడూరు టీమ్ 25వేలు ద్వితీయ బహుమతి సిద్ధవటం టీమ్ 15 వేల రూపాయలు, తృతీయ బహుమతి మాధవరం పాడు టీమ్ 7500 రూపాయలు అతికారి కృష్ణ అందజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు రాజేష్, శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ శ్రీరామ్ వినోద్ కుమార్,హరి రాయల్, పోలిశెట్టి శ్రీనివాసులు, చిన్న వెంకటయ్య,రత్నం సుబ్రమణ్యం, మహబూబ్ బాషా, పసుపులేటి గంగయ్య,, ఆవుల రాజా, పసుపులేటి కళ్యాణ్, తదితర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పుట్టా సుధాకర్ యాదవ్ గెలుపుకు కృషి చేస్తాం

### - నాగిపోగు గంగయ్య



బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 26(తరణం విలేఖరి) : మైదుకూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ గెలుపు కృషి చేస్తామని టీడీపీ బ్రహ్మంగారి మఠం మండల నాయకులు నాగిపోగు గంగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్న సుధాకర్ యాదవ్ గెలుపు తథ్యమని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సుధాకర్ యాదవ్ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరేస్తామన్నారు.

# పార్టీ మాటే శిరోధార్యం.

### పార్టీ విజయమే మా లక్ష్యం.
### తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,
### గుత్తికొండ త్యాగరాజు, సురేంద్ర యాదవ్.



మదనపల్లి ఫిబ్రవరి 26, ( బి. శ్రీనివాసులు రెడ్డి ) :తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మాటే శిరోధార్యమని, మా పార్టీ అభ్యర్థుల విజయమే తమ లక్ష్యమని తెలుగు దేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి, గుత్తికొండ త్యాగరాజు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సురేంద్ర యాదవ్ లు స్పష్టం చేశారు. సోమవారం తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి జయచంద్రా రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి దుశ్యాలువ, పూల మాల తో సన్మానించారు. ఈ సందర్భంగా గుత్తి కొండ త్యాగ రాజు, సురేంద్ర యాదవ్ లు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టిడిపి ఉమ్మడి పార్టీ ల ఎమ్మెల్యే మరియు ఎంపీ అభ్యర్థుల విజయం కోసం అందరితో సమన్వయం చేసుకోని పనిచేయడం జరుగుతుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తంబళ్లపల్లి నియోజకవర్గం లో టిడిపి అభ్యర్థి విజయమే పరమావధిగా పనిచేస్తా మన్నారు. ఈ సందర్భంగా జయచంద్రా రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలు నీతివంతమైన నాయకులను ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

### అల్ ఇండియా బీసీ ఫెడరేషన్ ఉమ్మడి
### విశాఖ జిల్లా అధ్యక్షులు విల్లూరి పైడారావు పిలుపు



(అనకాపల్లి.ఫిబ్రవరి26,తరణం ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రైతుల పాలిట గుదిబండగా మారిపోతుందని,అల్ ఇండియా బీసీ ఫెడరేషన్ ఉమ్మడి విశాఖజిల్లా అధ్యక్షులు విల్లూరి పైడారావు ఆక్షేపించారు,స్థానిక వి.వి.రమణ రైతు భారతి హాల్లో జరిగిన కళాజాతను ప్రారంభించి ప్రసంగించారు,ల్యాండ్ టైటిల్ యాక్ట్ వలన ఆంధ్రప్రదేశ్ రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అధికార పార్టీ లో ఉన్న పెద్దలు మన భూమిని రెడ్ మార్క్ పెట్టించి దోచుకుంటున్నారని ఇది చాలా అన్యాయం అని అన్నారు,దీనిపై ప్రజల్లో తిరుగుబాటు రావాలని కోరారు ప్రజలు నీతివంతమైన నాయకులను ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఈ సభలో ప్రజలను కోరారు ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు,అవినీతి అధికార యంత్రాంగం తో రైతులు ఇబ్బంది పాలవు తున్నారని మాజీ ఐఏఎస్ అధికారి సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేష్ కుమార్ పేర్కొన్నారు.ఓటర్లలో చైతన్యం రావాలని ప్రతి ఒక్కరు ఓటు హక్కును ప్రలోభాలకు లోను కాకుండా వినియోగించుకోవాలని కోరారు,ఏయూ ఎంపీసిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రధాన కార్యదర్శి వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యధనస్వామ్యంగా మారిందన్నారు.ఎన్నికలలో ధనాఝ్యపరులైన పోటీ చేసే స్థితి వచ్చిందన్నారు.రంగం ప్రజా సాంస్కృతిక వేదిక కన్వీనర్ రాజేష్ బృందం పాడిన పాటలు సబికులను ఆకర్షింప చేశాయి.ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ దూర విద్యా కేంద్ర పూర్వ డైరెక్టర్ ప్రొఫెసర్ పి హరి ప్రకాష్,రోటరీ క్లబ్ అధ్యక్షులు పి.జే నాయుడు, తదితరులు ప్రసంగించారు.ఈ సభకు అధిక సంఖ్యలో రైతులు పాల్గొని సభను జయప్రదం చేశారు.రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అధికార పార్టీ లో ఉన్న పెద్దలు మన భూమిని రెడ్ మార్క్ పెట్టించి దోచుకుంటున్నారని ఇది చాలా అన్యాయం అని

అన్నారు,దీనిపై ప్రజల్లో తిరుగుబాటు రావాలని కోరారు ప్రజలు నీతివంతమైన నాయకులను ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఈ సభలో ప్రజలను కోరారు ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు,అవినీతి అధికార యంత్రాంగం తో రైతులు ఇబ్బంది పాలవు తున్నారని మాజీ ఐఏఎస్ అధికారి సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేష్ కుమార్ పేర్కొన్నారు.ఓటర్లలో చైతన్యం రావాలని ప్రతి ఒక్కరు ఓటు హక్కును ప్రలోభాలకు లోను కాకుండా వినియోగించుకోవాలని కోరారు,ఏయూ ఎంపీసిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రధాన కార్యదర్శి వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య ధనస్వామ్యంగా మారిందన్నారు.ఎన్నికలలో ధనాఝ్యపరులైన పోటీ చేసే స్థితి వచ్చిందన్నారు.రంగం ప్రజా సాంస్కృతిక వేదిక కన్వీనర్ రాజేష్ బృందం పాడిన పాటలు సబికులను ఆకర్షింప చేశాయి.ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ దూర విద్యా కేంద్ర పూర్వ డైరెక్టర్ ప్రొఫెసర్ పి హరి ప్రకాష్,రోటరీ క్లబ్ అధ్యక్షులు పి.జే నాయుడు, తదితరులు ప్రసంగించారు.ఈ సభకు అధిక సంఖ్యలో రైతులు పాల్గొని సభను జయప్రదం చేశారు.

# అన్నమయ్య జిల్లా మదనపల్లె లో ఘోర రోడ్డు ప్రమాదం.

### స్కార్పియో ఢీ కొనడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి.
### మరికొంత దూరం వెళ్లి లారీని ఢీకొట్టడంతో
### స్కార్పియో లో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు మృతి.
### మృతులో కోళ్లవారిపల్లికి చెందిన ఇద్దరు,
### రామారావు కాలనీకి చెందిన మరో ముగ్గురు.
### మృతుల కుటుంబీకులను ఓదార్చిన
### నేతలలు, క్షతగాత్రులను పరామర్శ.





మదనపల్లె ఫిబ్రవరి 26, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం బెంగళూరు రోడ్డులోని బార్లపల్లి వద్ద ఆదివారం రాత్రి స్కార్పియో ఢీకొన్న ఘటనలో స్థానికంగా రోడ్డు ప్రక్కన వెళ్తున్న కోళ్లవారిపల్లి కి చెందిన ఇద్దరు రైతులు ఘటన స్థలంలోనే దుర్మరణం చెందారు. స్కార్పియో అక్కడి నుంచి తప్పించుకుని వెళ్లి పోయే క్రమంలో ఎదురుగా వస్తున్న లారీని ఢి కొట్టడంతో స్కార్పియో లో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు అక్కడి కక్కడే దుర్మరణం చెందారు. ఈ ప్రమాద సంఘటన మదనపల్లి లో తీవ్ర విషాదాన్ని నింపిది. ఘటనకు సంబంధించి మదనపల్లి తాలూకా సిఐ శేఖర్ కథనం మేరకు వివరాలు మదనపల్లి మండలం బార్లపల్లి సమీపంలోని కోళ్లవారిపల్లి కు చెందిన చంద్రయ్య (50), సుబ్రహ్మణ్యం ఆచారి (62) లు పాలు పోయడానికి బెంగళూరు రోడ్డుకు వచ్చి పాలు పోసి ఇంటికి వెళ్ళడానికి వెళ్తున్న సమయం లో మదనపల్లి రామారావు కాలనీకి చెందిన ఓ స్కార్పియో మదనపల్లికి వచ్చే క్రమంలో బార్లపల్లివద్ద రైతులను ఢీకొంది. ఈ ప్రమాదంలో కోళ్లవారిపల్లి కి చెందిన చంద్రయ్య, సుబ్రహ్మణ్యం ఆచారి అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ప్రమాదం చేసి తప్పించుకుని పారిపోయే క్రమంలో స్కార్పియో మరికొంత దూరం మదనపల్లి వైపు వెళ్లి బెంగుళూరు వైపు గా వెళ్తున్న లారీని వేగంగా ఢీకొంది. ఈ ఘోర ప్రమాదంలో స్కార్పియో లో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో డ్రైవింగ్ చేస్తున్న విక్రమ్ (35), శ్రీనాద్ ( 26), తిలక్ ( 19) మృత్యువాత పడగ చరణ్ కుమార్ ( 25), హరీష్ ( 33), మహేష్ ( 31) గాయపడ్డారు. వారిని మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుండి మెరుగైన వైద్యం వైద్యులు రేఫర్ చేశారు. ఇందులో చరణ్ కుమార్, హరీష్ ల పరిస్థితి ఆందోళన కరంగా ఉందని సమాచారం. కాగా మదనపల్లి కి వచ్చే సమయం లో చీకిల బైలు చెక్ పోస్ట్ కు సమీపంలో రోడ్డు ప్రక్కన కారును డీ కొట్టారు. అక్కడ నుండి మరి కొంత ముందుకు రాగానే ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చనిపోయిన వారంతా మదనపల్లి పట్టణం, రూరల్ మండలానికి చెందిన వారు కావడంతో తీవ్ర విషాదం నెలకొంది. మృతదేహాలకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ శేఖర్ తెలిపారు. విషయం తెలిసిన వెంటనే వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్, టిడిపి నాయకులు దొమ్మల పాటి రామేష్, షాజహాన్ బాషా మరియు జనసేన, కాంగ్రెస్ నాయకులు బాధితులు కుటుంబ సభ్యులను ఓదార్చడం తో పాటు క్షతగాత్రులను పరామర్శించారు. సోమవారం పోస్టుమార్టం పూర్తి చేసిన అనంతరం మృత దేహాలను వారి కుటుంబ సభ్యులకు అంద జేశారు.

# బార్లపల్లి రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి ఆర్‌జే వెంకటేష్.



మదనపల్లె ఫిబ్రవరి 26, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :బార్లపల్లి రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది ఆర్‌జే వెంకటేష్ డిమాండ్ చేశారు.సోమవారం ఆయన మాట్లాడుతూ మద్యం కోసం పక్క రాష్ట్రాలకు వెళ్ళి ప్రమాదాలతో మృత్యువాత పడటం ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే అంటూ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేష్ మండిపడ్డారు. చీకలబైలు పంచాయతీ బార్లపల్లి వద్ద జరిగిన ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బార్లపల్లి వద్ద జరిగిన ప్రమాదంలో ఐదు మంది మృత్యువాత పడటం ప్రభుత్వ హత్యలే అన్నారు. పాలు పోసి వస్తు రోడ్డు పక్కన నిలబడి వున్న సుబ్రహ్మణ్యం, చంద్ర కుటుంబలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబానికి రూ. 25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించడం తోపాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామి ప్రకారం మధ్యాన్ని నిషేదించి ఇచ్చిన మాట నిలుపుకుని ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు.

# పెంచల్ ప్రసాద్ హత్య కు సంబంధించిన నిందితులను అరెస్ట్...

### అక్రమ సంబంధాలు వల్లే హత్య
### జరిగిందని వెల్లడించిన
### డి.ఎస్.పి శ్రీనివాసులు రెడ్డి






నెల్లూరు ఫిబ్రవరి 26(తరణం బ్యూరో )నెల్లూరు రెండో పట్టణ పరిధిలోని రామచంద్రాపురం వద్ద ఈనెల 18వ తేదీన జరిగిన మాదుపూరు పెంచల ప్రసాద్ హత్య కేసును పోలీసులు ఛేదించారు.నెల్లూరు నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిందితులను ప్రవేశపెట్టి వివరాలను డీ.ఎస్పీ శ్రీనివాసులు రెడ్డి వెల్లడించారు.అక్రమ సంబంధం కారణంగానే భర్త,మేనమామ అయిన పెంచల ప్రసాద్ ను భార్య హత్య చేయించిందని డీ.ఎస్పీ తెలిపారు.ఈ హత్యలో మొత్తం ఎనిమిది మృతుడి భార్యకు సహకరించారన్నారు. ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సీఐ బాబి ప్రత్యేక బృంధాలుగా ఏర్పడి కేసును ఛేధించారని తెలిపారు.మృతుడి భార్య పొంతన లేని సమాధానం చెప్పడంతో సాంకేతిక ఆధారాల సాయంతో నిందితులను గుర్తించి విచారించి కేసును ఛేధించామని డీ.ఎస్పీ శ్రీనివాస రెడ్డి వివరించారు.కేసును ఛేధించిన సీఐ బాబి,ఇతర పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఐ లు రహిమాన్,చంద్రావతి,,రోజి, పవన్ కుమార్, రత్తయ్య, సురేంద్ర బాబు,మోహన్ బాబు,వేణు,మస్తానయ్య,వెంకటేశ్వర్లు, మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

27.02_Thur-Tharanam 1-8.qxd 2/26/2024 6:52 PM Page 5



# పతాంజలి యోగా ఉచిత శిక్షణ కేంద్రం ఆరు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యోగా గురువులకు సత్కారం.

### .భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల గుల్మోహార్ పార్క్ లో పతాంజలి ఉచిత యోగా శిక్షణ కేంద్రం స్థాపించి నేటికి ఆరు సంవత్సరాలు ముగిసిన సందర్భంగా యోగా శిక్షణ కేంద్రాన్ని స్థాపించిన గురువులు రాజేందర్ తివారి, గురుజీ (సీనియర్ గురువులు), నూనె సురేందర్ గురుజీ, గారెల వెంకటేష్ ముదిరాజ్ గురుజీ లకు గుల్మోహార్ పార్క్ కాలనీ అధ్యక్షులు షేక్ ఖాసిం, నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్, కాలనీలోని పలువురు ప్రముఖులు కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ యోగా గురువు రాజేందర్ తివారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..ఈ పతాంజలి యోగా శిక్షణ కేంద్రం ఇలాగే కొనసాగాలని కాలనీ ప్రజలు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండాలని అన్నారు. యోగ అనేది మన నిత్యజీవితంలో ఒక భాగం అని అన్నారు. యోగాను సరిగ్గా వినియోగించుకుంటే ఎలాంటి అనారోగ్య పాలు కాకుండా జీవితాన్ని ఆనందంగా ఉత్సాహంగా ఉంచుకునేలా చేస్తుంది అని అన్నారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ఉచిత యోగా కార్యక్రమంలో అందరూ పాల్గొని తమ ఆరోగ్యాలు కాపాడుకోవాలని ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. ప్రతి ఒక్కరు యోగా మెడిటేషన్ ధ్యానం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. ఎన్ని ఆస్తులు ఉన్నా ఎంత సంపద ఉన్నా ఆరోగ్యాన్ని కాపాడలేవు, మనమే మన ఆరోగ్యాన్ని



కాపాడుకోవాలని ప్రతిరోజు యోగా ప్రాణయామం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుల్మోహార్ పార్క్ కాలనీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, నేతాజీనగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, బిల్డర్ వెంకటేశ్వర్లు, స్టంట్ యోగ గురువులు ప్రియా, లక్ష్మీ, గాయత్రీ, నాగరాజు, రవీందర్, శ్రీహరి, చంద్రకాంత్ హెూమ్ చంద్, నాగేష్, మురళి, రవి, యోగా గురువులు, యోగా శిక్షకులు, యోగా సభ్యులు, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మార్చ్ 3 పల్స్ పోల్స్ పోలియో విజయవంతం చేయాలి

### సమావేశంలో జిల్లా కలెక్టర్ వెల్లడి

నిర్మల్ ఫిబ్రవరి 26(తరణం బ్యూరో) మార్చ్ 3 పల్స్ పోలియో కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం పై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మార్చి 3 న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. అపుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. జిల్లాలో 5 సంవత్సరాల లోపు చిన్నారులు 86290 మంది ఉన్నారని తెలిపారు. పట్టణ పరిధిలో 88, గ్రామీణ ప్రాంతాలలో 543 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమానికి విస్తృత ప్రచారం కలిపించేలా గ్రామాలలో టాం టాం నిర్వహించాలన్నారు. బస్ స్టాండ్, రైల్వే స్టేషన్లు, పట్టణ ముఖ్య కూడళ్లలో కేంద్రాలు ఏర్పాటుచేయాలని సూచించారు. ఆశ, ఏ.ఎన్.ఎం, అంగన్వాడీ సిబ్బంది, మహిళల సంఘాలు, సంబంధిత శాఖల అధికారులు కార్యక్రమ నిర్వహణలో చురుగ్గా పాల్గొనాలని అదేశించారు. మారుమూల ప్రాంతాలు, సంచార జాతులు, ఇటుక బట్టీలు, నిర్మాణ స్థలాల లోని చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే 4, 5 తేదీలలో ఇంటింటి సర్వే నిర్వహించాలని సూచించారు. అంతకుముందు




ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన సీనియర్ సర్వలెన్స్ మెడికల్ ఆఫీసర్ డా. అతుల్ పల్స్ పోలియో కార్యక్రమ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డి.ఆర్.ఓ గంగయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ధనరాజ్, డి.ఆర్.డి.ఓ విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా, రైతు బంధు ప్రభుత్వ నిధులను దారి మళ్లించిన నిందితులను అరెస్ట్

### సైబరాబాద్ సిపి..అవినాష్ మహంతి

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఫిర్యాదు మేరకు కొందుర్గ్ మండలం అగ్రిర్యాల్ క్లస్టర్‌కు సంబంధించి రైతు భీమా 20 క్లెయిమ్‌లు చేసినట్లు తెలిసింది. అనుమానాస్పదంగా గుర్తించబడింది. రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం, అగ్రికల్చర్ క్లస్టర్, అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (ఏఈవో) ఏ1గోరేటి శ్రీశైలం, వయస్సు 41. ఏ2.ఓదెలు వీరా స్వామి, వయస్సు 47, డ్రైవర్, రైతు బీమా కింద 20 నకిలీ క్లెయిమ్‌లతో ఎల్ఐసీ మొత్తాన్ని ఒక కోటి రూపాయలు,130 మంది నకిలీ పట్టాదార్లు, రైతుబంధు పథకం హక్కుదారులు కాని వారి రైతుబంధు పథకాన్ని దుర్వినియోగం చేసి, నిధులను 2019 నుండి ఇప్పటి వరకు ఒక కోటి, జి. శ్రీశైలం, ఇతరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.రంగారెడ్డి జిల్లా అధికారి ఫిర్యాదు మేరకు కొందుర్గ్ పీఎస్ సీఆర్‌వో కేసు నమోదు చేశారు. నెంబర్ 25/2024 యు/ఎస్ 409, 420, 467, 468, 471, 477-ఏ ఐపిసి కింద దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం సీపీ ఆదేశాల మేరకు సైబరాబాద్ కేసును తదుపరి విచారణ నిమిత్తం సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగానికి బదిలీ చేశారు. ఈ కేసు దర్యాప్తు సమయంలో, ఈఓ డబ్ల్యు బృందం నిందితుడిని ఆదివారం అరెస్టు చెసినారు.గోరేటి శ్రీశైలం 2017 నుండి రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం అగిర్యాల్ క్లస్టర్‌లో అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. అతను రైతు భీమా, రైతు బంధు కింద ప్రభుత్వ మొత్తాలు, నిధులను దుర్వినియోగం చేయాలని అనుకున్నాడు, రైతు బీమా పథకం కింద తెలిసిన వ్యక్తుల పేర్లను నమోదు చేసుకున్నాడు. అతను పట్టాదార్ పాస్ బుక్ (ఇందులో పిపిబి నంబర్‌గా పిలుచుకుంటారు) ఉపయోగించి సీసీ ఎల్ ఏ నుండి రైతు భీమా పోర్టల్ ద్వారా సమాచారాన్ని సేకరించి, 60 ఏళ్లు దాటిన అర్హత లేనివారు, ఇప్పటికే మరణించినవారు, నకిలీ క్లెయిమ్ కోసం భూమి లేనివారు వంటి నకిలీ క్లెయిమ్‌కు సమర్పించారు. సుమారు 20 మంది సభ్యుల బీమా, ఒక కోటి. నిందితుడు అసలు పట్టాదార్ పేరుకు బదులుగా నకిలీ పేరు, ఆధార్ నంబర్‌ని ఉపయోగించి రైతు బీమా పోర్టల్ ద్వారా సీసీఎల్ ఏ లో నమోదు చేస్తాడు. సీసీఎల్ ఏ కార్యాలయం ప్రకారం వారి ఆధార్ నంబర్ ప్రతి సంవత్సరం రైతు బీమా పోర్టల్ ద్వారా వ్యవసాయ అధికారికి పట్టాదార్ వివరాలను పంపుతుంది. సరైన ధృవీకరణ తర్వాత. నమోదు ప్రక్రియను సమర్పించిన తర్వాత, నిందితులు మరణానికి దరఖాస్తు చేసుకునేవారుఅతనికి తెలిసిన నామినీ పేరు, నామినీ బ్యాంక్ ఖాతా నంబర్‌తో సహా సమర్పించడం ద్వారా క్లెయిమ్ చేయండినకిలీ మరణ ధృవీకరణ పత్రాలు తొమ్మిది బ్యాంకులో బీమా మొత్తాన్ని సులభతరం చేయడం, ఎంపిక వద్ద ఏ1 ఖాతా. ఇదే పద్ధతిలో నిందితులు నాన్-రెసిడెంట్స్, నాన్-క్లెయింట్లు, పిపిబిని ఉపయోగించి రైతు బందు పోర్టల్



ద్వారా సీసీఎల్ ఏ నుండి రైతు బందు పథకం యొక్క పట్టాదార్లనంబర్, ఆధార్ కార్డ్లు, బ్యాంక్ 1వ పేజీని సేకరించడం ద్వారా వారి తరపున దరఖాస్తు చేస్తాడు. బ్యాంక్ ఖాతా నంబర్‌ను సవరించడానికి పాస్ బుక్ వివరాలు. అతనికి అనేక బ్యాంకు ఖాతాలు

ఉన్నాయిఏ2 పేరు, అతను సైదాబాద్, సంతోష్‌నగర్, దిల్సుక్‌నగర్ బ్యాంక్ ఖాతాలను తెరిచాడు, హైదరాబాద్ అంతటా వివిధ ప్రదేశాలు. ఇప్పటివరకు ఏ1 రైతు బందును క్లెయిమ్ చేసి పొందారు. 130 మంది నాన్-క్లెయిందారులు, పట్టాదార్లు. ఆ విధంగా, ఏ2 తో కుమ్మక్కైన ఏ1 నిందితుడు ఓదెలు రైతు బీమా, రైతు బందు కింద ప్రభుత్వ మొత్తాలను వీర స్వామి మోసం చేశాడు సుమారు రెండు కోట్లు. ఈఓ డబ్ల్యు అధికారులు నిందితుల

ఉదాహరణ నుండి మెటీరియల్ వస్తువులు, డాక్యుమెంటరీ సాక్ష్యాలను స్వాధీనం చేసుకున్నారు, అంటే మొబైల్ ఫోన్లు-02, జాతీయం చేయబడిన బ్యాంకు డెబిట్ కార్డులు-07, నకిలీ, నకిలీ మరణ ధృవీకరణ పత్రాలు మరియు ఎల్ ఐ సి పత్రాలు -05 ఏ-1 ఇంటి నుండి. రైతు బీమా, రైతును దారి మళ్లించేందుకు నిందితులు పథకం పన్నినట్లు విచారణలో తేలింది. బందు పథకం, రైతు బీమా, రైతు బందు పోర్టల్ ద్వారా సిసిఎల్ ఏ నుండి డేటాను సేకరించి, ఎల్ ఐ సి నుండి 20 నకిలీ క్లెయిమ్‌లను క్లెయిమ్ చేసి, పట్టాదార్లు లేని 130 మందిని మోసం చేసి, రైతు బందు నిధులను నిందితులు, ఏఈవో భార్య బ్యాంకు ఖాతాలకు రూపాయలను ఏఈవో తన సహచరుడి సహాయంతో మొత్తాలను డ్రా చేసి ఆస్తులు అంటే కొందుర్గ్ గ్రామంలో ఎకరాల 2.35 గుంటల వ్యవసాయ భూమి, తుమ్మలపల్లి గ్రామంలో ఎకరాల 8.20 గుంటల వ్యవసాయ భూమి, అలాగే 183 చదరపు చౌరస్తాలో ఓపెన్ ప్లాట్‌ను కూడా కొనుగోలు చేశారు. ఏఈవో భార్య పేరు మీద కొనుగోలు చేసిన ఆస్తులన్నీ. మహేశ్వరి.శ్రీను కేసు దర్యాప్తు చేస్తున్నా ఎ.శ్రీధర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఆర్థిక నేరాల విభాగం, సైబరాబాద్, పర్యవేక్షణలో. కె. ప్రసాద్, డిసి. కమీషనర్ ఆఫ్ పోలీస్, ఈ ఓ డబ్ల్యు, కేసు నమోదు చేసి విచారణ చెస్తున్న సైబరాబాద్ పోలీసులు.

# ఐఎన్ టియుసి నూతన కార్యాలయం ఏర్పాటు

### .అధ్యక్షులు శివసాయి జెట్లీగ్

పఠాన్ చేరు, ఫిబ్రవరి 26 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని బొల్లారం పట్టణంలో ఐఎన్ టియుసి కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ ఐఎన్ టియుసి అధ్యక్షుడు శివ సాయి జట్లిగ్ మాట్లాడుతూ.. కార్మికులు ఉద్యోగులు ఎవరికి ఏ కష్టం వచ్చిన వారి కోసం ఐఎన్ టియుసి అండగా నిలిచి వారి సమస్య పరిష్కారం అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నర్సింహ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రాన్, సంతోష్, లాయర్ లక్ష్మణ్, లాయర్ కిరణ్, లాయర్ తిరుపతి, గౌస్, కేసిపి, నరేష్, అర్టెక్స్ కంపెనీ నాయకులు, తోసిబా కంపెనీ నాయకులు, సభ్యులు, అభిమానులు, మహిళ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ లపై న్యాయ విచారణ జరపాలి.

### జిల్లా కలెక్టర్ ఆశిష్ కు ఫిర్యాదు




ఖానాపూర్ ఫిబ్రవరి 26(తరణం బ్యూరో) ఇటీవల ఖానాపూర్ లో నిరుపేదల కోసం కేటాయించిన డబుల్ బెడ్ రూంలో అర్హులకు తీవ్ర అన్యాయం జరిగిందని న్యాయ విచారణ జరిపించాలని ఖానాపూర్ పట్టణవాసులు కోరుతున్నారు ఈ మేరకు నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణిలో సోమవారము పిర్యాదు చేశారు పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని అర్జి సమర్పించారు పలుమార్లు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన లాభం లేకుండా పోయిందని ఆరోపించారు డిసెంబర్ నెల 19న కూడా పిర్యాదు చేశామని అన్నారు ఇల్లు భూములు ప్రభుత్వ ఉద్యోగులకు స్థానికేతరులకు సైతం డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించడం అవినీతికి పాల్పడడమేనని అన్నారు పూర్తి స్థాయిలో విచారణ జరిపించి నిరుపేదలకు అప్పగించాలని కోరారు ఈ మేరకు హైకోర్టులో న్యాయ విచారణ కోసం కూడా దరఖాస్తు చేసుకున్నామని జిల్లా కలెక్టర్కు తెలిపారు ఈ కార్యక్రమంలో బి శ్రీనివాస్ ఎండి గౌస్ డి వరలక్ష్మి టి రత్నమాల అప్సర బేగం సమ్రిన్ తదితరులు పాల్గొన్నారు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అవినీతిపరులని బయటకు తీసి డబుల్ బెడ్ రూమ్లు నిరుపేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు

# పద్మశాలీల సంక్షేమానికి పెద్ద పీట, పద్మశాలి సంఘం భవనంను ప్రారంభించిన చైర్మన్.

### .తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, ఫిబ్రవరి, 26 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పద్మశాలి కులస్తుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, సంక్షేమ పథకాలలో అభివృద్ధి కార్యక్రమాల్లో వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ లో నూతనంగా నిర్మించిన పద్మశాలి సంఘం భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గంలోని పద్మశాలీల అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఎల్లప్పుడు అండగా నిలుస్తున్నారని తెలిపారు. చేనేత రంగానికి ఊపిరిలూదిన గొప్ప నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, కౌన్సిలర్ల కల్పన ఉపేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యునుస్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శేఖర్, రమేష్ గౌడ్, మకం మల్లేష్ ,పద్మశాలి సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాడిసన్ బ్లూ హెూటల్ లో కొకైన్ తో పట్టుబడిన డైరెక్టర్ బృందం

### అరెస్టు చేసిన..సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ పరిధిలోని గచ్చిబౌలి లోని రాడిసన్ బ్లూ హెూటల్‌లో జరిగిన పార్టీలో కొంతమంది వ్యక్తులు కొకైన్ డ్రగ్‌ను వినియోగించడంపై తెలుసుకున్న సైబరాబాద్, గచ్చిబౌలి పోలీసులు కలిసి ఈ కేసులో ఆపరేషన్ నిర్వహించారు.నిందితుల వివరాలుగజ్జల వివేకానంద్, వయస్సు 37 సంవత్సరాలు, మంజీరా గ్రూప్ ఆఫ్ కంపెనీల డైరెక్టర్.సయ్యద్ అబ్బాస్ అలీ జెఫ్రీ.నిర్భయ్, కేదార్, (06) స్వాధీనం చేసుకున్న వస్తువులు, వాడిన ప్లాస్టిక్ కవర్లు, (3) కొకైన్ (ప్రతి ఒక్క గ్రాము వినియోగించే ముందు).మాదక ద్రవ్యాల వినియోగానికి ఉపయోగించే తెల్లటి రంగు కాగితం. మూడు సెల్‌ఫోన్‌వివరాలు ఇలా ఉన్నాయిఫిబ్రవరి 25 న వివేకానంద్ తన స్నేహితులతో డ్రగ్స్ సేవించినట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో, పోలీసు బృందాలు హెూటల్‌ను సందర్శించాయి, ఆ సమయానికి అతిథులు అందరు అక్కడి నుండి పారిపోయారు. హెూటల్ గదులను పరిశీలించిన పోలీసుల బృందం మూడు కొకైన్ ప్లాస్టిక్ సాచెట్‌లను (ఒక్కొక్కటి ఒక గ్రాము), మాదకద్రవ్యాల వినియోగం కోసం వైట్ పేపర్ రోల్‌ను కనుగొన్నారు. మిగతా సమాచారం మేరకు పోలీసు బృందాలు జూబ్లీహిల్స్‌లోని గజ్జల వివేకానంద్ ఇంటిని సందర్శించి పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. విచారణలో అతను రాడిసన్ బ్లూ హెూటల్‌లో కొకైన్‌తో తన హెూటల్ గదిలో తన స్నేహితుల కోసం పార్టీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించాడు. అతడిని వైద్య పరీక్షల నిమిత్తం పంపగా, అతడికి డ్రగ్స్ పాజిటివ్ అని తేలింది. ఈ కేసులో డ్రగ్ పెడ్లర్లు, ఇతర వినియోగదారులను గుర్తించి కేసు దర్యాప్తు చేస్తున్నా పోలీసులు.

27.02_Thur-Tharanam 1-8.qxd 2/26/2024 6:52 PM Page 6



# వైసీపీలోకి చేరిన కాంగ్రెస్ నేతలు

## కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే వాసుపల్లి



(విశాఖపట్నం.ఫిబ్రవరి26, తరణం ప్రతినిధి)స్థానిక 29,వ వార్డు కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు, మత్స్యకార నాయకులు మైలపిల్లి సూర్యారావు జలమడుగుల లక్ష్మీకాంతం దంపతులు వైసీపీలోకి చేరారు. 29వ వార్డు వైసిపి అధ్యక్షుడు పీతల వాసు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ దక్షిణంలో వైసీపీ జెండా ఎగరడం ఖాయమని,జగనన్న అందిస్తున్న సుపరిపాలనకు ప్రజలతోపాటు ఇతర పార్టీ నేతలు కార్యకర్తలు వైసీపీకి మొగ్గు చూపుతున్నారని వెల్లడించారు.కులం మతం పార్టీలు చూడని ఒకే ఒక్క జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని,మరో 30 ఏళ్ళు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉంటారని ధీమా వ్యక్తం చేశారు.29వ వార్డులో ప్రజా ఆదరణ ఉన్న మైలపల్లి సూర్యారావు, లక్ష్మీకాంతం దంపతులు రావడం ఆవార్డులో మరింత బలం చేకూరిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో 29వ వార్డు స్టేట్ ఫారెస్ట్ డైరెక్టర్, మండల ప్రెసిడెంట్ పీతల వాసు,స్టేట్ డైరెక్టర్ నీలాపు లక్ష్మి, వైసిపి నాయకులు బెవర మహేష్,కోరాడ సురేష్,బుల్లెట్ రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాద సంఘటన జరగడం దురదృష్టకరం...

## -సంతాపం తెలిపిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



రామాపురం ఫిబ్రవరి 26( తరణం విలేఖరి ) అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని జాతీయ రహదారి పై సెరికల్చర్ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన రహదారి ప్రమాదంలో రామాపురం మండలం సరస్వతిపల్లె గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన భవాని (32) ఈమె కుమార్తె వినీత(4) వీరి భావ కుమారుడు కృష్ణబాబు (22) లు మృతి చెందడం దురదృష్టకరమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.వారి మృతి పట్ల సంతాపం తెలిపారు.పోలీసు వైద్యాధికారులుకు శ్రీకాంత్ రెడ్డి ఫోన్ ద్వారా మాట్లాడి పోస్ట్ మార్టం తదితర సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. బాధిత కుటుంబాలకు తోడుగా నిలుస్తామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# బండలాగుడు పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే మేడా



సిద్ధవటం ఫిబ్రవరి 26(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) భాకరాపేట శివారులో వెలసిన శ్రీశ్రీశ్రీ సద్గురు కాశిరెడ్డినాయనస్వామి 22 వ ఆరాధన మహోత్సవాలలో భాగంగా నిర్వహించిన ఎడ్ల బండలాగుడు పోటీలను రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 50,000/ మేడా వెంకట మల్లిఖార్జున రెడ్డి, రాజంపేట శాసనసభసభ్యులు.మేడా రఘునాథరెడ్డి,మేడా మధుసూధన్ రెడ్డి (వైయస్ఆర్ సిపి నాయకులు, సిద్ధవటం మండల ఇన్చార్జ్), రెండవ బహుమతి 30,000/- మేకపాటి జయరామిరెడ్డి కుమారుడు సుబ్బారెడ్డి, (మాజీ సర్పంచ్, మాధవరం).మూడవ బహుమతి 20,000/- కీశే నాగం లక్ష్మిరెడ్డి సతీమణి నాగం వెంకటసుబ్బమ్మ మాజీ సర్పంచ్. అందజేయడం జరిగింది కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు

# ప్రధాన రహదారి కి ఆనుకొని ఉన్న సర్వీస్ రోడ్డును ఆక్రమించి పర్మనెంట్ షెడ్లు వేసిన బడా వ్యాపార సంస్థలు..పట్టించుకోని అధికారులు



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతినిత్యం వేలాది మంది వెళ్లే ప్రధాన రహదారి 200 ఫీట్ల రోడ్డు, అందులో సర్వీస్ రోడ్డులో శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని బడా వ్యాపార సంస్థలు.వీఆర్కే సిల్క్స్, ఆర్ఎస్ బ్రదర్స్, టాటా మోటర్స్, చందన బ్రదేర్స్, ముఖ్యంగా ఎమ్ఆర్బిబి ముందు పర్మనెంట్ పెంకుటిల్లు కట్టి వ్యాపారం చేస్తున్నారు. డబ్బాలే కాకుండా వారి వ్యాపార సంస్థల నేమ్ బోర్డులు "నాథు అండ్ సన్స్", ఆర్ కె కలెక్షన్ లాంటి బోర్డ్ లు పెట్టి ఎలాంటి అనుమతులు లేకుండా భారీ ఎత్తున ఏర్పాటు చేయడం వలన ముందు నుండి వచ్చే ట్రాఫిక్ కు కనిపించ కుండా ఉండడం వలన ఇబ్బందులు పడుచున్న ప్రయాణికులు, వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులకు తెలిపిన పట్టించు కోవడంలేదు. పొట్టకూటి కోసం నాలుగు పయ్యాలా బండి పెట్టుకొని చిన్న చిన్న వ్యాపారం చేసే వారిని జిహెచ్ఎంసి అధికారులు, ట్రాఫిక్ పోలీసులు బెదిరించి వారిని ఇబ్బందులు పెడుతుంటారు. ఇలా బడ వ్యాపారవేత్తలు, వారి షాపుల ముందు డబ్బాలు పెట్టి ఒక్కొక్క డబ్బా కు 20 వేల నుంచి 30 వేల వరకు నెలకు కిరాయి వసూలు చేసుకుంటూ ట్రాఫిక్ ఎంతో ఇబ్బంది కలిగిస్తున్నారు. బడా వ్యాపారస్తుల దగ్గర వెళ్లరు. ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి పది గంటల వరకు చందానగర్ ఆర్ఎస్ బ్రదర్స్ నుండి దీప్తి నగర్ మూలమల్పు వరకు ట్రాఫిక్ వలన ఎంతో ఇబ్బందులు పడుచున్నారు.అధికారులు పరిశీలించి వెంటనే డబ్బాలు తొలగించాలని వినతిపత్రం అందజేశారు. ప్రజల కోసం ప్రతినిత్యం పనిచేసే ప్రజల మనిషి మీ మిద్దెల మల్లా రెడ్డి.

# చెరువులు, కుంటల కబ్జాలపై చర్యలు తీసుకోవాలి

## ప్రజావాణిలో తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసిన..బద్దం కొండల్ రెడ్డి



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పరిధిలోని చెరువులు, కుంటలలో ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లలో గోపి చెరువు, చాకలి చెరువు, చందానగర్ లోని గంగారం పెద్ద చెరువు, మల్లయ్యకుంట, మదీనాగూడ లోని ఈర్ల చెరువు, రాయసముద్రం, మంగళి వారి కొత్తకుంట, హఫీజ్ పెట్ కాయిదామ్మ కుంట, టిప్పుస్వామికుంట, మియాపూర్ లోని పటేల్ చెరువు, నాయనమ్మ కుంట, రేగులకుంట, గురునాధ్ చెరువు, ఖానామేట, కెల్లాడు వారి యుద్ధాపూర్ లోని దుర్గం చెరువు, సున్నం చెరువు, మెడికుంట తుమ్మిడి చెరువు, కొండపూర్ లోని జంగావాణి కుంట, నేర్ల చెరువు, నానక్ రాంగుడా మెడికుంట, గోపన్ పల్లి, నల్లకుంట, 26 ఎఫ్టి ఎల్ అక్రం నిర్మాణలు జరుగు చున్నవి. నల్లగండ్లలోని పెద్దచెరువు తదితర చెరువులలో ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ ల "నాళాలలో అక్రమా నిర్మాణాలు చేసిన వాటిని వేంటనే తొలగించి, చెరువు, కుంటాలు, నాలాలూ హద్దులను నిర్ణయించి చెరువు కట్టలపై వచ్చని చెట్లను నాటి రాబోయే తరాలకి నీటి ఎద్దడి లేకుండా చెరువుకుంటలను నిండుకుండలాగ కళాకళడే విధంగా జలవనరులను, పర్యావరణాన్ని కాపాడలని, అలాగే చెరువు కట్టలపై నడకదారి ( వాకింగ్ ట్రాక్) ఏర్పాటు చేయాలని, అక్రమ నిర్మాణలని తొలగించాలని మదర్ సేవా సమితి సోషల్ వెల్ఫేర్, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి ప్రజావాణి లో తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.

# ౨౬ మంది లబ్ధిదారులకు అసైన్మెంట్ పట్టాలు పంపిణీ..

## మొగాళ్లూరు లో జల శుద్ధి వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి





నెల్లూరు ఫిబ్రవరి 26(తరణం బ్యూరో )రాష్ట్రంలో ప్రజలకిచ్చిన హామీల మేరకు సంక్షేమ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అమలుచేసి, వివిధ అభివృధి పనులను చేపట్టి పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని , రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.తొలుత పొదలకూరు మండలం మొగళ్లూరు గ్రామంలో మండల ప్రజాపరిషత్ నిధులు 8 లక్షల రూపాయలతో నిర్మించిన జల శుద్ధి కేంద్రాన్ని (వాటర్ ప్లాంట్ ను) ప్రారంభించారు. అనంతరం పులికల్లు గ్రామంలో 21.50 లక్షల రూపాయలతో సైడ్ కాలువలు ప్రారంభించారు. 96 మంది లబ్ధిదారులకు 124 ఎకరాల అసైన్మెంట్ పట్టాలు పంపిణీ చేసారు.137 మంది లబ్దిదారులకు ఇళ్ళ పట్టాల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలోమంత్రిమాట్లాడుతూ..గ్రామాలకు సంబంధించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దక్కిందని మంత్రి తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం వృద్ధుల పింఛను అంచలంచలుగా పెంచుకుంటూ జనవరి నుండి రూ 3000/- లు పింఛను గ్రామ వాలెంటీర్ల వ్యవస్థ ద్వారా వారి ముంగిటకే వచ్చే విధంగా ఏర్పాటు చేశారన్నారు. వై . యస్.అర్ పథకం ద్వారా సంఘ బంధాలకు నాలుగు విడతల్లో రుణమాఫీ చేశారన్నారు. వై యస్ ఆర్ చేయూత పథకం 3 విడతలు అమలుపర్చి, 4 వ విడత ఈ నెలలోనే రు.18,750/- లు వంతున మహిళల ఖాతాల్లో నేరుగా జమ చేస్తామన్నారు. 20 సంవత్సరములుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న పేద రైతులకు "దున్నేవాడిదే భూమి" అనే నినాదాన్ని నిజం చేస్తు వారికి సర్వ యాజమాన్య హక్కులు కల్పిస్తూ పట్టాలను పంపిణీ చేశామని, ఇది దేశ చరిత్రలోనే రికార్డు అన్నారు. వ్యవసాయ భూములకు పట్టాలు పంపిణీ చేయడంతో పాటు జగనన్న చేదోడు, వాహన మిత్ర, మత్స్యకార భరోసా, రైతు భరోసా, ఈ బీసీ నేస్తం,అమ్మఒడి, వంటి మరెన్నో పథకాలకు రూపకల్పన చేసి సమర్థవంతంగా అమలు పరచడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దక్కిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వారి వారి అర్హతను బట్టి ఏ పథకాలు వర్తిస్తాయో తెలియ చెప్పి ఆ పథకాలు వారికి లభ్యమయ్యే విధంగా చూశామన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సైడ్ కాలువలు, సిమెంట్ రోడ్లు నిర్మించా మని, ప్రతి ఇంటికి రక్షిత నీటి కొళాయిలు ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. గ్రామాలలో ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపా మన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు చేపట్టామని, దానితో ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర కంటే 20 శాతం అధికంగా వెచ్చించి రైతులు లాభపడే విధంగా పుట్టి 23 వేల రూపాయలకు రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారన్నారు.పులికల్లు గ్రామానికి కమ్యూనిటీ హాలు ప్రజలు కోరారని, దానికి వెంటనే 25 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అదేవిధంగా పర్వతాపురం ప్రాంతానికి మాతమ్మ గుడి నిర్మించమని అడిగారని, దానికి సంబంధించి విధి విధానాలు పూర్తి చేసి టీటీడీ నిధులు 10 లక్షల రూపాయలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ నిచ్చారు. మా కుటుంబాన్ని ఆదరించిన గ్రామాల్లో పులికల్లు గ్రామం కూడా ఒకటని, ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అంతక ముందు పులీకల్లు గ్రామం లో నిర్మిస్తున్న " జగనన్న ఇళ్లను" మంత్రి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పొదలకూరు తహసిల్దార్ వీర వసంత కుమార్, ఎంపీడీవో మహమ్మద్ రఫీ , జడ్పిటిసి నిర్మలమ్మ, ఎక్స్ ఎంపీటీసీ భారతమ్మ, వైస్ ఎంపీపీ వేణుంబాకం చంద్రశేఖర్ రెడ్డి ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి నివాసానికి ఎక్కువైనా అభిమానులు తాకిడి



లక్కిరెడ్డిపల్లి: ఫిబ్రవరి 26 తరణం విలేఖరి రాయచోటి టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి కి అభిమానులు తాకిడి రోజు రోజుకు పెరుగుతున్నది. దిన దినము మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి స్వగృహంలో ఈరోజు తాకిడి ఎక్కువగా ఉంది భవిష్యత్తు లో ఆయన తీసుకునే నిర్ణయం కు భరోసాగా ఉంటామంటూ ఆర్ ఆర్ ఆర్ అభిమానులు తో కార్యచరణ గురించి చర్చిస్తున్నారు అధిష్టానం 2024 ఎన్నికలలో రాయచోటి తెలుగుదేశం పార్టీ ఆయనకు టికెట్ ఇవ్వకపోవడంతో ఆయనతోపాటు కార్యకర్తలు నిరుస్తాహంతో ఉన్నారు అభిమానులతో ఆయన చర్చించి గ్రామాలలో మండలాల వారీగా అందరితో భవిష్యత్తు కార్య చరణ పై చర్చించడం మొదలుపెట్టారు పార్టీకి కట్టుబడి పనిచేయవలన ఇతర పార్టీలోకి వెళ్లాలని అనే విజయంపై వారితో చర్చించడం జరుగుతున్నది లక్కిరెడ్డిపల్లి రామాపురం చిన్న మండలం సంబేపల్లి రాయచోటి గాలివీడు మండలాల టిడిపి అభిమానులు ఆర్ఆర్ వర్గం ప్రజలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు ఒకటి రెండు రోజుల్లో మాజీ ఎమ్మెల్యే నిర్ణయాన్ని తెలియచేసేలా ఉన్నారు ఇంతలో టిడిపి పార్టీ అధిష్టానం పిలుపు వస్తుందా ఏ మేరకు నిర్ణయం తీసుకుంటాడా లేదా ప్రజల పక్షానే ఉండి స్వతంత్రంగా పోటీ చేస్తాడా అనే దానిపై చర్చోప చర్చలు జరుగుతున్నవి ఏది ఏమైనా టిడిపి పార్టీ సీనియర్ నేతలు పార్టీ పెద్దలు చర్చ జరపాలని అని అనుకుంటే త్వరపడితే మంచిదని ఆయన ఈ లోపు ఒక నిర్ణయం తీసుకోకముందే టిడిపి పార్టీ జాగ్రత్త పడాలి లేని ఎడల ఒకసారి మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి నిర్ణయం తీసుకుంటే వెనక్కి తగ్గదని పలువురు చర్చించుకుంటున్నారు

27.02_Thur-Tharanam 1-8.qxd 2/26/2024 6:52 PM Page 7



# జూనియర్ అసిస్టెంట్ సుజనేంద్ర కు సన్మానం



బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 26(తరణం విలేఖరి) : ఏపీ పంచాయతీ రాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగ సంఘం బద్వేల్ డివిజన్ సంబంధించి జాయింట్ సెక్రటరీగా బ్రహ్మంగారి మఠం మండల జూనియర్ అసిస్టెంట్ బొల్లు సుజనేంద్ర ఎంపికయ్యారు. సోమవారం బ్రహ్మంగారి మఠం మండలంలో తోటి ఉద్యోగులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శివ మల్లేశ్వరప్ప, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మల్లికార్జున, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం



సిద్ధవటం ఫిబ్రవరి 26(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మండలంలోని జ్యోతి గ్రామం సమీపంలో వెలసిన శ్రీశైల దేవస్థానానికి దక్షిణ ముఖ ద్వారమైన జ్యోతి సిద్ధవటేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి శ్రీశైల దేవస్థానం అధికారులు అర్చకులు స్థానికులు ఆధ్వర్యంలో శనివారం రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ముందస్తుగా శ్రీశైలానికి దక్షిణ ముఖ ద్వారమైన సిద్ధవటం లోని జ్యోతి సిద్వాటేశ్వర స్వామి ఆలయంలో లోక కళ్యాణార్థం కళ్యాణ మహోత్సవ వేడుకలు సాంప్రదాయకంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శ్రీశైలం దేవస్థానం వేదపండితులు,అర్చకులు ప్రత్యేక పూజలు చేసి శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను పలు రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి కళ్యాణ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు నాగేశ్వరరావు,వేద పండితులు స్వరూప్,శరత్,అర్చకులు సునీల్ కుమార్, స్థానికులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణం తిలకించారు.

## ఆంధ్రప్రదేశ ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ గా డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక.



మదనపల్లె ఫిబ్రవరి 26, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ గా డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో అత్యంత ఉన్నత స్థానమైన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ గా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల నర్సింగ్ హోమ్స్ యజమానులు డాక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి లాంటి పోరాట పటిమ కలిగిన నాయకుడు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం వల్ల ప్రైవేట్ హాస్పిటల్ లకు సంబంధించిన అన్ని రకాల న్యాయపరమైన వివాదాలన్నింటికీ ఒక చక్కటి పరిష్కారం లభిస్తుందన్న ధీమా తమకు లభించిందని ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలు వ్యక్తం చేశారు. ఈయన గతం లో అందించిన సేవలతో పోలిస్తే ఇంకా మరెన్నో పెద్ద పదవులను పొందే అర్హత ఉందని అభిప్రాయ పడ్డారు. సుదీర్ఘ కాలంగా డాక్టర్లకు సంబంధించిన ఎన్నో రకాల అసోసియేషన్లల్లో డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి విశేష సేవలందిస్తున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హార్సిలీ హిల్స్ బ్రాంచ్ సెక్రటరీగా మూడు సంవత్సరాలు, ప్రెసిడెంట్ గా మూడు సంవత్సరాలు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అప్పా రాష్ట్ర ఉపాధ్యక్షులుగాఅనేక రకాల డాక్టర్ ఏ వి సుబ్బారెడ్డి బాధ్యతలు నిర్వహించారు.

# జాతీయ లోక్ అదాలత్ షెడ్యూల్లో మార్పు

కడప, ఫిబ్రవరి 26 (తరణం ప్రతినిధి ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ , అమరావతి వారి ఆదేశానుసారంగా "జాతీయ లోక్ అదాలత్ షెడ్యూల్ 2024 మార్చి 9వ తేదీన (రెండవ శనివారం) జరగవలసి ఉండగా మహా శివరాత్రి మరియు నిరంతర ప్రభుత్వ సెలవుల కారణంగా 2024 మార్చి 16వ తేదీకి (మూడో శనివారం) వాయిదా పడినది అని కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి- జి. శ్రీదేవి మరియు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి- ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# స్పందన ప్రజల అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

### జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



అన్నమయ్య ఫిబ్రవరి 26 (తరణం బ్యూరో)ప్రత్యేక శ్రద్ధతో ప్రజల అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు... ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణలు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ.... పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీదారుడు సంతృప్తిచెందేలా అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా సంతృప్తి స్థాయి పెరిగేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు.లి స్పందన ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని...పీలేరు మండలం తలపుల గ్రామ మజరా చల్లా వారి పల్లెకు చెందిన ఏ. యర్రం రెడ్డి.... డ్రిప్పు పరికరాల కొరకు ప్రభుత్వ పద్దుకు నేను డబ్బులు చెల్లించినాను. పైపులు మంజూరు చేశారు కానీ నాకు రావాల్సిన పైపులు తక్కువ ఇచ్చినారు. విచారణ చేసి ఇంకను రావాల్సిన పైపులు వెంటనే ఇప్పించవలసిందిగా జాయింట్ కలెక్టరుకు అర్జీ సమర్పించారు.పిటియం మండలం కమ్మ చెరువుకు చెందిన ఎన్.ఎల్ సురేశ్వర్ (63) తనకు సదరం సర్టిఫికేట్ కొత్త నెంబర్ జారీ చేయవలసిందిగా కోరుతూ జాయింట్ కలెక్టరుకు అర్జీ సమర్పించారు.మదనపల్లి మండలం దేవళంపల్లికి చెందిన యం.రెడెప్ప వారసత్వంగా తనకు వచ్చిన భూమిని విచారణ చేసి ఆన్లైన్ చేయించవలసిందిగా కోరుతూ జాయింట్ కలెక్టరుకు అర్జీ సమర్పించారు.ఈ స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పొదుపుతో!... ఆర్థిక సాధికారత సాధించాలి

### జిల్లాలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలుప్రారంభం

### జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



అన్నమయ్య ఫిబ్రవరి 26 :( తరణం బ్యూరో)ప్రతి ఒక్కరూ పొదుపును అలవాటు చేసుకుని ఆర్థిక లాభాలను పొంది... ఆర్థిక సాధికారత సాధించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ తెలిపారు.సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ లోని స్పందన హాల్లో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్బిఐ వారి "ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు 2024" ప్రచార పోస్టర్లను జేసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ... రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది 2024 ఫిబ్రవరి 26 నుంచి మార్చి ఒకటి వరకు జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. ప్రతి బ్యాంకులో ఆర్థిక అక్షరాస్యత గురించి బ్యాంకుకు వచ్చే ప్రజలకు, లబ్ధిదారులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తారు. డబ్బులను అనవసరంగా ఖర్చులు పెట్టకుండా పొదుపు చేయడం, అవసరానికి మాత్రమే ఖర్చు చేయడం, డిజిటల్ చెల్లింపులు అలవాటు చేసుకోవడం, డిజిటల్ చెల్లింపుల సందర్భంగా మోసపోకుండా అప్రమత్తతతో వ్యవహరించడం తదితర అంశాలలో కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు పోటీలు నిర్వహిస్తారు. వీటన్నిటిపై ప్రజలందరూ అవగాహన కల్పించుకుని ఆర్థిక సాధికారతను సాధించాలని జేసి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణరావు, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి దాసిరి పల్లి జయచంద్ర రెడ్డి జనసేన సంపూర్ణ మద్దతు.

### మొలకల చెరువు లో భారీ ర్యాలీ, బహిరంగ సభ.



మదనపల్లె ఫిబ్రవరి 26, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తంబళ్లపల్లె నియోజకవర్గం లో జనసేన తంబళ్లపల్లె ఇంఛార్జి సాయి నాథ్ అధ్వర్యంలో టీడీపీ తంబళ్లపల్లె అభ్యర్థి దాసిరి పల్లి జయచంద్ర రెడ్డి ని కలసి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సోమవారం ఈ నేపద్యం లో మొలకల చెరువు లో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం టీడీపీ కార్యాలయం ఎదుట బహిరంగ సభను నిర్వహించారు. టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థిని భారీ మెజార్టీ తో గెలిపించాలని అయన పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు."జయచంద్ర రెడ్డికి అభినందనల వెల్లువ.జయ జయ ద్వానాలతో బ్రహ్మరథం" :తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ టికెట్ దాసిరిపల్లి జయ చంద్రారెడ్డికి దక్కడంతో రెండు రోజులుగా మొలకల చెరువులోని ఆయన స్వగృహం జన సందోహంతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని ఆరు మండలాల నుండి తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ మండల అధ్యక్షులు, క్రియాశీలక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలి వచ్చి జయచంద్ర రెడ్డికి అభినందనలు అందజేశారు. దింతో జయచంద్ర రెడ్డి ప్రజాభిమానానికి ఉక్కిరిబిక్కిరి అయ్యారు. గత ఐదేళ్లుగా తెలుగుదేశం పార్టీ నిస్తేజంలో ఉండి వైకాపా నాయకుల అరాచకాలు, అక్రమ కేసులకు భయపడిన పార్టీ శ్రేణులు ఆదుకునే నాయకుడు వచ్చాడని జయ చంద్రారెడ్డిని కలుసుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులను ఉద్దేశించి జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో భవిష్యత్తులో అరాచకాలకు, దోపిడీ పాలనకు చమర గీతం పాడుదామని వెచ్చేది తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వమేనన్నారు. ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది స్వేచ్ఛగా జీవించే రామరాజ్యం వస్తుందని భరోసా ఇచ్చారు. తనను అభినందించడానికి తరలివచ్చిన వారికి జయచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నేటి నుండే ఎన్నికల ప్రచార శంఖారావాన్ని పూరిస్తున్నానని ప్రకటించారు.

# మెరుగైన బోధనకు స్విఫ్ట్ చాట్.

- స్విఫ్ట్చాట్ యాప్ తో క్షణంలోనే సందేహాల నివృత్తి,
- స్విఫ్ట్చాట్పై అవగాహన

సదస్సులో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి.






రాయచోటి ఫిబ్రవరి 26 తరణం ప్రతినిధి విద్యార్థులకు ఉపాధ్యాయులు మెరుగైన విద్యాబోధన అందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్లాట్ పాం పై నడిచే స్విఫ్ట్చాట్ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉందని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం పాఠశాలలో స్విఫ్ట్చాట్ యాప్ పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో యాప్ ను ఏ విధంగా డౌన్లోడ్ చేసుకోవాలి? ఏ విధంగా ఉపయోగించాలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూస్విఫ్ట్చాట్ యాప్ను డౌన్లోడ్ చేసుకోవటం ద్వారా బోధనా నైపుణ్యాలను పెంచుకోవటంతో పాటు పాఠ్యాంశ సందేహాలను నివృత్తి చేసుకునేందుకు వీలుంటుందని తెలిపారు. పాఠశాల విద్యలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులతో అమలులోకి వచ్చిన డిజిటల్ విద్యా బోధనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకుస్విఫ్ట్చాట్ యాప్ ఎంతో దోహద పడుతుందన్నారు. ఆధునిక విద్యాబోధనలో సహాయకారిగా స్మార్ట్ఫోన్ ద్వారా ఎటువంటి ప్రశ్నకైనా సమాధానాన్ని కనుగొనే నూతన విధానంలో తాజాగా స్విఫ్ట్చాట్ యాప్ను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. గత విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ స్కూళ్లకు పంపిణీ చేసిన స్మార్ట్ టీవీలు, ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానెల్ (ఐఎఫ్పీ)లు,ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అందించిన ట్యాబ్లలో ముందుగానే స్విఫ్ట్చాట్ యాప్ ను ఇన్స్టాల్ చేయడం జరిగిందన్నారు. స్మార్ట్ ఫోన్స్ ఉన్న విద్యార్థుల తల్లిదండ్రుల్లో స్విఫ్ట్చాట్ యాప్ గురించి అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ యాప్ నందు క్విజ్లు, కాంపిటేషన్ జోన్, స్కిల్ కార్నర్లు, రివార్డులు, డిజిటల్ జోన్, సబ్జెక్ట్ గేమ్స్, వీడియోలు వంటివి చాలా ఆసక్తికరంగా ఉన్నాయన్నారు. తెలియని అంశాన్ని వాట్సాప్ చాట్ మాదిరిగా ఈ స్విఫ్ట్ చాట్లో ఎస్ఎం ఎస్ చేస్తే క్షణంలో దానికి సమాధానం ప్రత్యక్షమవుతుందన్నారు. అలాగే నచ్చిన అంశాన్ని సేవ్ ఐటమ్స్ నందు స్టోర్ చేసుకునే అవకాశం కూడా ఉందన్నారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అద్భుతంగా ఉపయోగపడే గొప్ప యాప్ ను పరిచయం చేసినందుకు పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ గారికి, కమిషనర్ సురేష్ కుమార్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

27.02_Thur-Tharanam 1-8.qxd 2/26/2024 6:52 PM Page 8



# ఫిర్యాదుదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

### -జిల్లా కలెక్టర్ వి .విజయ్ రామ రాజు



కడప, ఫిబ్రవరి,26 (తరణం బ్యూరో ): స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ వి .విజయ్ రామ రాజు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు.. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి .విజయ్ రామ రాజు తోపాటు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ పి డి ఆనంద్ నాయక్ లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి .విజయ్ రామ రాజు మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా వచ్చిన అర్జీలలోతొండూరు మండలానికి చెందిన పి. రామాంజనేయులు పంట నష్టపరిహారం ఇప్పించాలని అర్జీని సమర్పించారు.ఒంటిమిట్ట కు చెందిన లక్ష్మీ నారాయణ భూమిని ఆన్లైన్ లో నమోదు చేయాలని,కడప కు చెందిన ప్రవళిక ఇంటి స్థలం కొరకు,కడప నకాశ్ వీధికి చెందిన ధనలక్ష్మి తన భూ సమస్య ను పరిష్కరించాలని స్పందన కార్యక్రమంలో అర్జీలు సమర్పించారుఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రవాణా వ్యవస్థలో మేటిగా.. వైఎస్ఆర్ జిల్లా

### -జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు
### -రూ. 20.35 కోట్ల కేంద్ర నిధులతో కడప రైల్వే స్టేషన్ అభివృద్ధి నిర్మాణ పనులకు శంఖుస్థాపన
### -వర్చువల్ విధానం ద్వారా శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ





కడప, ఫిబ్రవరి 26 (తరణం బ్యూరో): కడప రైల్వేస్టేషన్ తో పాటు.. జిల్లాలో రహదారి, విమానయాన సేవలు మరింత విస్తృతం కానున్నాయని, రవాణా వ్యవస్థలో వైఎస్ఆర్ జిల్లా మేటిగా నిలవనుందని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు.భారత రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో.. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. దేశ వ్యాప్తంగా 554 అమృత్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, దాదాపు 1,500 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు రోడ్ అండర్ బ్రిడ్జిల నిర్మాణ పనులకి శంఖుస్థాపనలు, నిర్మాణాలు పూర్తి చేసుకున్న మరికొన్నింటిని దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంబంధిత కేంద్ర మంత్రులతో కలిసి సోమవారం వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అందులో భాగంగా దక్షిణ మధ్య రైల్వే గుంతకల్ డివిజన్ పరిధిలోని 15 స్టేషన్లతో పాటు 24 రోడ్ అండర్ బ్రిడ్జిలకు, రూ. 20.35 కోట్ల కేంద్ర నిధులతో కడప రైల్వే స్టేషన్ అభివృద్ధి నిర్మాణ పనులకు ప్రధానమంత్రి వర్చువల్ విధానం ద్వారా శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక రైల్వే శుభం హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.లిజిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ దార్శనిక దృక్పథం నుండి ప్రేరణ పొంది, ప్రయాణీకుల అనుభవాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని.. రైల్వే స్టేషన్లను ఉన్నత స్థాయిలో అభివృద్ధి చేసి విశేషమైన మార్పును తీసుకువచ్చేలా.. కేంద్ర రైల్వే శాఖ భారీ పరివర్తనకు నాంది పలికింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రైల్వే స్టేషన్లలో ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడమే కాకుండా.. వాటిని నగరాల్లో ప్రాధాన్యత గల కేంద్రాలుగా రూపొందించడానికి ప్రణాళికలు రూపొందించింది. ఈ

నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు రూ.3.141 కోట్ల మొత్తం వ్యయంతో 72 స్టేషన్ లను పునరాభివృద్ధి చేయడానికి 'అమృత్ స్టేషన్'లుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ అభివృద్ధి లక్ష్యం కేవలం రైల్వేస్టేషన్లను మెరుగుపరచడమే కాకుండా.. వినియోదారుల అవసరాలకు తగ్గట్లుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్ది.., ప్రయాణ సమయంలో గడిపే చిన్నపాటి సమయం చిరస్మరణీయ గుర్తింపుగా ప్రయాణీకులకు గొప్ప అనుభూతిని మిగిల్చే విధంగా సౌకర్యాలు, సదుపాయాలను అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించడం అభినందనీయం అన్నారు.రాష్ట్రంలో ముఖ్యమైన రైల్వే స్టేషన్లలో ఒక్కటైన కడప స్టేషన్.. పెరుగుతున్న రైలు వినియోగదారుల అవసరాలను తీర్చే ఉద్దేశ్యంతో అమృత స్టేషన్ల పథకం కింద అభివృద్ధికి నోచుకుంటోంది. గడిచిన ఎన్నో ఏళ్లుగా కడప రైల్వే స్టేషన్ ప్రయాణీకుల రద్దీలో, ఎన్నోరైళ్ల రాకపోకల నిర్వహణలో గణనీయమైన వృద్ధిని సాధించిందన్నారు.అభివృద్ధి చెందుతున్న రైల్వే కూడలిగా.. ప్రాధాన్యతను సంతరించుకున్న కడప స్టేషన్ ను జిల్లా ప్రజల సౌకర్యార్థం దాదాపు రూ.20.35 కోట్ల వ్యయంతో అమృత్ భారత్ స్కీమ్ కింద అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధమైందన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా ఈ రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారంతో పాటు ప్రయాణ ప్రాంగణంలో అధునాతన ట్రాఫిక్ నియంత్రణ సదుపాయాలు, వెయిటింగ్ రూములు, ప్రయాణికులకు అనువుగా ఉండే సమాచార సూచికలు వంటి అనేక పబ్లిక్ సదుపాయాలను వృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనుల అనంతరం కడప రైల్వే స్టేషన్ ఒక అపురూపమైన నూతన జవసత్వాలు సంతరించుకుని, అత్యుత్తమ శ్రేణి స్టేషన్ గా ప్రాముఖ్యత సంతరించుకోనుందన్నారు. రైలు వినియోగదారులకు ఆహ్లాదకరమైన అనుభూతని అందించడమే కాకుండా.. ఆంధ్రనీ ఆకర్షించేలా స్థానిక కళా సంస్కృతిక వైభవాన్ని బాహ్య నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందన్నారు.వైఎస్ఆర్ జిల్లా ప్రజలకు కడప రైల్వేస్టేషన్ అధునాతన సదుపాయాలతోపాటు కడప విమానాశ్రయం కూడా... అధునాతన సౌకర్యాలను, విశిష్టమైన ఎయిర్ లైన్స్ సేవలను అందించనుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కడప విమానాశ్రయం అభివృద్ధిలో భాగంగా రూ. 215 కోట్లతో కొత్త టర్మినల్ ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియను కూడా పూర్తి చేయడం జరిగిందని.. మరో నెల రోజుల్లో అభివృద్ధి పనులకు శిలాఫలకం కూడా వేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా కడప-బెంగుళూరు, కడప-తిరుపతి రహదారి, కడప-నెల్లూరు ప్రధాన రహదారులను విస్తృతం చేయడం జరుగుగుతొందన్నారు. దీంతో వైఎస్ఆర్ జిల్లాలో అన్ని రకాల రవాణా వ్యవస్థలు మరింత పటిష్టం కనున్నాయన్నారు. రైల్వే, రహదారులు, విమానయాన సేవల విస్తృతంతో.. జిల్లా మరింత అభివృద్ధి పథంలోకి రానుందని.. జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.అంతకు ముందు లైవ్ ద్వారా దేశ ప్రధాని ప్రసంగిస్తూ.. వేగవంతమైన రైల్వే సేవలను అందించే క్రమంలో రైల్వే స్టేషన్ల ఆధునీకరణకు, రైల్వే స్టేషన్ల పునర్ రూపాంతరం కొరకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. రోడ్డు, రైలు ప్రయాణీకుల సౌకర్యార్థం, రైల్వే సేవల వినియోగదారుల భద్రతా ప్రమాణాలను పెంపొందించుటలో భాగంగా.. అధిక సంఖ్యలో చేపడుతున్న రైల్వే స్టేషన్ల నిర్మాణాలు, రోడ్డు ఓవర్ బ్రిడ్జీలు, రోడ్డు అండర్ బ్రిడ్జిల నిర్మాణాలు అమృత్ భారత్ ప్రగతికి ప్రత్యక్ష సాక్షాలుగా రూపుదిద్దుకోనున్నాయన్నారు.ఈ కార్యక్రమానికి కడప ఆర్డీవో మధుసూదన్, సీనియర్ డివిజన్ ఇంజనీర్ (కోఆర్డినేషన్)యూ. అక్కిరెడ్డి, ఎడి ఈఎన్ రాధాకృష్ణ, ఎడి ఎస్.టి.ఈ. కాత్యాయ కుమార్, చీఫ్ టిఐ ఉమర్ బాషా, డిఎంఓ డా. శ్రీనివాసులు, ఎస్.ఎం. శేఖర్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు శశిభూషన్ రెడ్డి, బిజెపి నేత సింగారెడ్డి రామచంద్రా రెడ్డి, స్థానిక బీజేపీ నాయకులు, పలు పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పారా లీగల్ వాలంటరీల ట్రైనింగ్ ప్రోగ్రామ్

### కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి -ఎస్ బాబా ఫక్రుద్దీన్





కడప, ఫిబ్రవరి 26 (తరణం ప్రతినిధి ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి- ఎస్ బాబా ఫక్రుద్దీన్ పురుషుల కేంద్రకారాగారము నందు మరియు మహిళల కేంద్రం కారాగారము నందు ఖైదీలలో సత్ప్రవర్తన కలిగిన వారిని నూతన పారా లీగల్ వాలంటీర్ల గా ఎన్నుకొని వారికి ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పురుషుల మరియు స్త్రీల కారాగారం నందు లీగల్ ఎయిడ్ క్లినిక్లు పనిచేస్తూ ఉంటాయి అని అన్నారు. ఈ క్లినిక్ లలో పారా లీగల్ వాలంటీర్లు విధులు నిర్వహిస్తూ తోటి ఖైదీల సమస్యలు తెలుసుకుంటూ వారు ఏవైనా అర్జీలు సమర్పిస్తే వాటిని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులకు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. వాటిని సెక్రెటరీ కం సీనియర్ సివిల్ జడ్జి పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. కేంద్రకారాగారంలో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ ను విజిట్ చేశారు. కేంద్రకారాగరంలో ఉన్న బీరువాల తయారీ ఫ్యాక్టరీని, బేకరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల లక్ష్యాన్ని ఛేదించాలి

### -విసి ద్వారా మండల స్థాయి అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప, ఫిబ్రవరి 26 (తరణం బ్యూరో ): జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పనులను లక్ష్యం మేరకు.. గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని బోర్డ్ మీటింగ్ హాలులో కాస్ట్ సర్వే, జిజిఎంపి పనులు, ఆరోగ్య సురక్ష, ఆరోగ్య శ్రీ కార్డ్స్, హౌసింగ్, జగనన్న ఆరోగ్య సురక్ష, ఈబిసి నేస్తం, అంగన్వాడీ తనిఖీలు, ఆధార్ సర్వే, జగనన్న పాల వెల్లువ సర్వే, ఈకెవైసి, పి.ఎమ్.ఇ.వై. తదితర వివిధ సంక్షేమ పథకాల అమలు తెరుపై జెసి జి. గణేష్ కుమార్, నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలిసి మండల అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ కుమార్ వీసి ద్వారా సమీక్ష చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఎలాంటి అలసత్వం వహించకుండా.. ప్రజలకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి అన్ ప్రాసెసెడ్ అర్జీలను పెండింగ్ లేకుండా ఏ రోజుకు ఆరోజు బిఎల్ఓ లకు అలికేట్ చేసి వాటిని పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు పెండింగ్ లేకుండా కంప్లీట్ చేయాలన్నారు. అలాగే ప్రయారిటీ బిల్డింగ్స్ నిర్మాణం, 2వ దశ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల అక్నాలెడ్జ్మెంట్ డేటా పై సమీక్ష నిర్వహించారు. ఎపి సర్వీసెస్, జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండల స్థాయిలో సంతృప్త స్థాయిలో నిర్వహించాలని, ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులకు వెంటనే.. పరిష్కార మార్గాలను చూపాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేపట్టిన పనులు, ప్రయారిటీ బిల్డింగుల పెండెన్సీ, అంగన్వాడీ తనిఖీలు, జగనన్న అమ్మఒడి తదితర అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బోర్డు మీటింగ్ హాలు నుండి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కౌసర్ బాను, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, జడ్పి సి ఇ ఓ సుధాకర్ రెడ్డి, డ్వామా, డి ఆర్ డి ఏ, హౌసింగ్ పి డీలు యాదుభూషన్ రెడ్డి, ఆనంద్ నాయక్, కృష్ణయ్య, పరిశ్రమల శాఖ జిఎమ్ జయలక్ష్మి, సీపీవో వెంకట్రావు, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాసులు రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

# మద్యపాన నిషేధం హామీపై మాట తప్పి మడమతిప్పినసీఎం జగన్

### నాసిరకం మద్యం అమ్మకాలు జరిపి ప్రజల ప్రాణాలతో చెలగాటం
### మద్యం, భూ దందాల వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలి
### రాయచోటి టిడి పి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి



అన్నమయ్య ఫిబ్రవరి 26( తరణం బ్యూరో)ప్రస్తుత ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి మద్య పాన నిషేధ హామీ పై మాట తప్పి మడమతిప్పిన సీఎం గా ఘనత సాధించారని రాయచోటి టిడి పి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి ఆరోపించారు. అన్నమయ్య జిల్లాకేంద్రం రాయచోటి పట్టణంలో మండిపల్లి భవన్ లో సోమవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాసిరకం మద్యం రాష్ట్ర ప్రజలకు అమ్మ కాలు జరిపి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ముఖ్యమంత్రి ని వెంటనే గద్దె దించాలని పిలుపునిచ్చారు.గత ఐదు సంవత్సరాలు గాఏ రాష్ట్రం లో లేని విదంగా ఆంధ్ర" రాష్ట్రం లో భూ కబ్జా లు దందాలు వై సిపి నేతల కనుసన్నలలో జరుపుతూ కోట్లాది రూపాయలు దండుకుంటున్న విషయం ప్రజలు ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు.రాయచోటి నియోజకవర్గం లో ఉన్నఏ ఒక్క ప్రాజెక్టు ద్వారా రైతులకు నీరు అందించిన దాఖలాలు లేవన్నారు.గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి సాధించాలంటేతిరిగి తమ అధినేత నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.గత ఐదు సంవత్సరాలుగా వైసిపి నేతల అరాచకాలను ప్రజలకు వివరిస్తూ తమ అమూల్యమైన ఓటునుసైకిల్ గుర్తుపై వేసి తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరికతెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంబేపల్లి మండల నాయకుల ఆధ్వర్యంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు .1,అడవి కంపల్లి ఎంపీటీసీ సభ్యుడు రామరాజు.2, దుద్యాల సర్పంచ్ ఎద్దుల లక్ష్మీదేవి. నీ రాంప్రసాద్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేశ్వర నాయుడు, దుద్యాల రవీందర్ రెడ్డి ,విష్ణువర్ధన్ ,పిఎన్ కాలనీ మాజీ సర్పంచ్ శశిధర్ రెడ్డి ,శివ కుమార్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యుడు , కాటమయ్య మాజీ సర్పంచ్ మోటు కట్ల ,భోజనపు బలరాం మాజీ ఎంపీటీసీ గునుకుంట్ల, సిద్ధారెడ్డి మాజీ సర్పంచ్ గునుకుంట్ల, మాజీ సర్పంచ్ ప్రభాకర్ నాయుడు, వీటితోపాటు సుబ్బరాజు ,ఆవులు సుబ్బయ్య ,సుబ్బారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ పార్టీ మండల నాయకుడు ,టిడిపి కార్యకర్తలు నాయకులు ప్రజలు

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.